Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 169 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం12-07-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

# 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

- తుంగతుర్తిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- 94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య
- తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బడిబాట కార్యక్రమం సత్ఫలితాన్ని ఇచ్చిన విషయం తెలిసిందే. వివిధ తరగతుల్లో మొత్తం 3.68 లక్షల మంది విద్యార్థులు సర్కారు బడుల్లో చేరారు. ఈ విషయంపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## నిర్మాణ రంగంలో ఫుల్‌జోష్



**హైదరాబాద్ :** ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చే సిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.80వేల కో ట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చిందని చెప్పారు. ప్రస్తు తం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారాల పెరుగుదల తదితర ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్ర భుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని, ఈ ప్రయాణం లో భాగస్వామ్యం కావాలని సివిల్ ఇంజనీర్లను కోరారు. మూడున్నరేళ్లలో 5లక్షల ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు పం పిణీ చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అసోసియేషన్

మిగతా 2లో

## తెలంగాణలో మరో 18 దత్తత కేంద్రాలు



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మరో 18 ప్రత్యేక దత్తత కేంద్రాలు, రెండు బాలల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పూర్తి కాగా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క ఆ ఫైల్‌పై శు క్రవారం సంతకం చేశారు. సీఎం ఆమోదం లభించిన వెంటనే ఈ కేంద్రాల ఏర్పాటుకు అధికారిక ప్రక్రియ ప్రారంభమవుతుంది. తెలంగాణలో శిశు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. అనాథలు, లేదా తల్లిదండ్రులు వదిలి వేసిన పిల్లలను దత్తత కేంద్రాల్లో సంరక్షిస్తూ, వారికి అన్ని అవసరాలను అందించడంతో పాటు, నిబంధనల ప్రకారం దత్తత ఇచ్చే ప్రక్రియను చేపడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 15 జిల్లాల్లో 17 దత్తత కేంద్రాలు ఉన్నాయి. వీటికి అదనంగా 18 కొత్త కేంద్రాల ఏర్పాటుతో మొత్తం దత్తత కేంద్రాల సంఖ్య 35కి చేరనుంది.పిల్లల అక్రమ విక్రయాలు, అనధికార దత్తతలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. దీనికి కొనసాగింపుగా దత్తత కేంద్రాలు, బాలల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్రణాళికల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటయ్యే కేంద్రాల నిర్వహణ, పిల్లల బాగోగుల కోసం ఏటా రూ.5.44 కోట్లు ఖర్చు అవుతాని తెలంగాణ ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసింది. అందులో 60 శాతం అంటే రూ. 3.26 కోట్లు కేంద్ర ప్రభుత్వం, మిగిలిన 40 శాతం రూ. 2.17 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో



## సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సూపర్డెంట్ డాక్టర్ మురళీకృష్ణ గారు

సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ గా నూతనంగా విచ్చేసిన డా"మురళి కృష్ణ గారిని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి చేపట్టిన సూపర్డెంట్ డాక్టర్ మురళీకృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మరియు అభినందనలు తెలియజేసిన నేటివ్ ఇండియన్ ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి కృష్ణ మరియు సంగారెడ్డి జిల్లా స్వేరో స్పోక్ పర్సన్ మల్లేష్ గౌడ్ గారు . నేటివ్ ఇండియన్ ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని అన్నారు. అదే విదంగా సంగారెడ్డి జిల్లలో అన్ని రకాల పేద ప్రజలకు చేస్తున్న వారు సేవ కార్యక్రమాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృందంతో పాల్గొనడం జరింగింది.

## రోహిత్ వేముల మరణానికి కారణమైన రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఎలా ఇస్తారు?

- రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్న భట్టి
- త్వరలోనే రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడి
- రోహిత్ కుటుంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని విమర్శ

2





2లో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో కవితకు ఏం సంబంధం?

- మహేశ్ కుమార్ గౌడ్
- రిజర్వేషన్ల క్రెడిట్ బీఆర్ఎస్ తీసుకోవడం ఏమిటని ప్రశ్నించిన టీపీసీసీ చీఫ్
- కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్య



2

## ఇంజనీరింగ్ కళాశాలలకు హైకోర్టులో చుక్కెదురు

## మయన్మార్‌లోని బౌద్ధ ఆరామంపై వైమానిక దాడి: 23 మంది మృతి



2

సత్యమేవ జయతే



# నిర్మాణ రంగంలో ఫుల్‌జోష్

ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్(హైదరాబాద్) సెంటర్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో 'నెక్స్ -జెన్ హైరైస్ బిల్డింగ్స్(అడ్వాన్స్మెంట్స్ ఇన్ కాంపోజిట్ అండ్ స్టీల్ స్ట్రక్చర్స్)' అనే అంశంపై నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సును ఆయన శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర సే వల స్థూల విలువ జోడింపులో ఇది 24.9 శాతం అని, ఈ గణాంకాలు తెలంగాణ నిర్మాణ రంగ ప్రగతికి నిదర్శనమ ని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. ఇటీవలి కాలంలో దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో హైరైస్ భవన నిర్మాణాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందని, మన హైదరాబాద్‌లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉందని, మరో 250 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉందని తెలిపారు. ఇలాంటి తరుణంలోనే మనం పర్యావరణహితంగా అడుగులు వేయాల్సిన బాధ్యత మనపై ఉందని, ఈ తరహా భారీ భవనాల నిర్మాణంలో రీన్‌ఫోర్స్ సిమెంట్ కాంక్రీట్(ఆర్ సీసీ) నిర్మాణాలకు బదులుగా కాంపోజిట్ అండ్ స్టీల్ స్ట్రక్చర్స్ కు ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు.

కంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ వినియోగం వల్ల భవనం పూర్తయ్యేందుకు పట్టే సమయం 40 శాతం, భారం 30 శాతం తగ్గుతుందని, భూకంపాలను సమర్థవంతంగా తట్టుకోగలవన్నారు. నిర్మాణ సమయంలో వెలువడే కాలుష్యం తగ్గుతుందని, మరీ ముఖ్యంగా పునర్వినియోగం వల్ల సర్క్యులర్ ఎకానమీ వృద్ధి చెందుతుందని చెప్పారు. తెలంగాణలో ఆవిష్కరణలు కేవలం మాటలకే పరిమితం కావడం లేదని, ఆచరణలోనూ చూపిస్తున్నామని అన్నారు. భావితరాల కోసం కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామని, ఇందుకు నగరవాసులకు అందుబాటులోకి తెచ్చిన స్టీల్ వంతెనలు గొప్ప ఉదాహరణ అని వివరించారు. నిర్మాణ రంగంలో ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం, బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా నిర్మాణ అనుమతుల్లో వేగం, జవాబుదారీతనం, విశ్వాసాన్ని పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామ ని పేర్కొన్నారు. కాంపోజిట్ స్టీల్ హై-రైజ్ డిజైన్‌పై జాతీయస్థాయిలో ఒకే రకమైన మార్గదర్శకాలు(కోడ్) తెచ్చేలా కేంద్రం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్)తో కలిసి పని చేస్తామన్నారు. సాంప్రదాయబద్ధంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వినూత్నంగా ఆలోచించాలని, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం ఎల్లపుడూ సిద్ధంగా ఉంటుందని యువ సివిల్ ఇంజనీర్లకు సూచించారు. స్మార్ట్ నగరాలు, స్థిరమైన గృహనిర్మాణం, సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ప్రతినిధులు ఎస్ జీఎస్ మూర్తి, మహేందర్ రెడ్డి, శేషాద్రి, కాశీరాం, నర్మదా, రమేష్, భీం రావు తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్ వేముల మరణానికి కారణమైన రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఎలా ఇస్తారు?

**రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్న భట్టి**

**త్వరలోనే రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడి**

**రోహిత్ కుటుంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని విమర్శ**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు. రోహిత్ మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోకుండా... పదవులు ఇస్తున్న బీజేపీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందని భట్టివిక్రమార్క తెలిపారు. న్యాయశాఖ దీనిపై పని చేస్తోందని చెప్పారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడించారు. రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్ కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవి ఇచ్చారని మండిపడ్డారు. దేశంలోని దళితులు, ఆదివాసీలకు గౌరవం లేకుండా బీజేపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి బీజేపీ పదవులు ఇస్తుందని దుయ్యబట్టారు. వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని... బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమని చెప్పారు. ప్రతి పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కూడా భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. రోహిత్ వేముల చనిపోతే ఆయన కుటుంబాన్ని కేసీఆర్ కనీసం పరామర్శించలేదని విమర్శించారు. యూనివర్సిటీల సంక్షేమాన్ని ఏ రోజూ పట్టించుకోలేదని మండిపడ్డారు. కర్ణాటక తరహాలో తెలంగాణలో పవర్ షేరింగ్ లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వంలో అందరం టీమ్ వర్క్‌తో పని చేస్తున్నామని ఆయన అన్నారు. ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ పనితీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు మితిమీరుతున్నాయని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, ప్రజల్లోకి వెళ్లడం లేదని విమర్శించారు. రూ. 2 లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది తమ ప్రభుత్వం నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. రేషన్ కార్డు ఆధారంగానే రుణమాఫీ చేసినట్లు చెప్పారు. సన్న బియ్యం విజయవంతమైందని, గతంలో వలె పక్కదారి పట్టడం లేదని ఆయన అన్నారు.

ఉచిత బస్సులకు మహిళల నుంచి మంచి స్పందన వస్తోందని ఆయన పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మూసీ సుందరీకరణ పనులు ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతాయని హామీ ఇచ్చారు. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ పనులు జరిగితీరుతాయని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తోందని తెలిపారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశమే లేదని ఆయన వ్యాఖ్యానించారు.

# అమెరికా వీసా ఇక గగన కుసుమం



న్యూఢిల్లీ : అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ విధానాలతో భారతీయుల అమెరికా కలలు కల్లలలయ్యేలా కన్పిస్తున్నాయి. జూలై 4న ట్రంప్ సంతకం చేసిన తన బిగ్ బ్యూటిఫుల్ బిల్లు కింద చాలామంది నాన్- ఇమిగ్రెంట్ వీసా వర్గాలపై పెనుభారం మోపుతూ, 250 అమెరికా డాలర్ల మేరకు కొత్త వీసా ఇంటిగ్రిటీ ఫీజు ను ప్రవేశ పె ట్టారు. టూరిజం కోసమో, చదువు లేదా అమెరికాలో పని చేసేందుకో వెళ్లే భారతీయ దరఖాస్తుదారులు 2026 నుంచీ వీసాలకోసం భారీ మొ త్తంలో ఖర్చు చేయాల్సి ఉంటుంది. గతంలో రూ15 వేల కంటే తక్కువ ఖర్చయ్యే సాధారణ పర్యాటక వీసాకోసం ఇక రూ 40 వేలవరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అమెరికా వీసా ఇం టిగ్రిటీ ఫీజు అనేది ప్రస్తుత వీసా ఖర్చులకు అదనంగా జోడించిన సర్ చార్జి సుమారు 250 డా లర్లు అంటే భారతీయ కరెన్సీలో 21,400 రూ పాయలు.ఇది తిరిగి వాపస్ చేయని మొత్తం. వీసా జారీ సమయంలో దీనిని తప్పనిసరిగా చె ల్లించాలి. ఇది 2026 సంవత్సరం నుంచి అ మలు లోకి వస్తుంది. ద్రవ్యోల్బణం ఆధారంగా ఈ రుసుమును ఏటా సర్దుబాటు చేస్తారు. అంటే అదనపు వడ్డింపు తప్పకపోవచ్చు. వలసదారులు కానివారికి ఈ రుసుము ప్రధానంగా వర్తిస్తుంది. వీటిలో బి-1, బి-2 పర్యాటక,వ్యాపార వీసాలు, ఎఫ్, ఎం- విద్యార్థి వీసాలు, హెచ్-1బి పనిచేసే ఉ ద్యోగులవీసాలు, జె అంటే ఎక్స్ఛేంజ్ సందర్శకు ల వీసాలు ఉన్నాయి. ఏ, జి వర్గాల లోని దౌత్య పరమైన వీసా హోల్డర్లకు మాత్రమేఈ రుసుము నుంచి మినహాయింపు ఉంటుంది. ప్రస్తుతం అ మెరికా బి-1, బి-2 వీసాల ధర 185 డాలర్లు, అం టే రూ.15,800 కంటే ఎక్కువ.ఇప్పుడు వీసా ఇంటిగ్రిటీ ఫీజు ఐ-94 కు 24 డాలర్లు, ఇఎస్టిఏ ఫీజు 13 డాలర్ల వంటి చిన్నచిన్న ఫీజులు కలిపితే, 472 డాలర్ల మేరకు పెరుగుతుంది. అంటే రూ.40,502 కు పెరుగుతుంది. ఇది ప్రస్తుత వీసాధర కంటే రెండున్నర రెట్లు ఎక్కువ. అంతే కాదు ఎఫ్, లేదా హెచ్ -1బి వీసాలకోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు, ఉద్యోగులకు, ఖర్చులు కూడా బాగా పెరుగుతాయి.వీసా రుసుము మాఫీ చేయడం కానీ, తగ్గించడం కానీ సాధ్యం కాదు. కొన్ని షరతుల ప్రకారం దానిని తిరిగి చెల్లించే అవకాశం లీలగా ఉంది. వీసా కలిగిన వ్యక్తి వీసా గడువు ముగిసిన ఐదు రోజులలోపు అమెరికా నుంచి బయలుదేరడం, లేదా చట్టబద్ధంగా వారు అమెరికాలో ఉంటే బసను పొడిగించుకోవడం, వంటి అన్ని వీసా నిబంధనలను పాటిస్తే ఫీజు వాపస్ పొందేందుకు అర్హులు. ఎవరైనా వీసా నియమాలను ఉల్లంఘిస్తే మాత్రం ఫీజు వాపస్ వర్తించదు. అంటే గోడకు కొట్టిన సున్నమే.అమెరికా ప్రభుత్వం తమ దేశాన్ని సందర్శించే విదేశీయులలో చట్టబద్ధమైన ప్రవర్తనను ప్రోత్సహించేందుకు భద్రతా చర్యగా అదనపు ఫీజు వడ్డింపును ప్రవేశపెట్టింది. ఇది భద్రతా డిపాజిట్ గా పనిచేస్తుంది. సందర్శకులు వీసా నియమాలు కచ్చితంగా పాటించేలా ఇది ప్రోత్సహిస్తుందని భావిస్తున్నారు. ఈ విధానాన్ని అమెరికా డిపార్ట్ మెంట్ ఆఫ్ హెూమ్ ల్యాండ్ సెక్యూరిటీ (డిహెచ్ ఎస్) నిర్వహిస్తుంది. ద్రవ్యోల్బణం ఆధారంగా ప్రతి సంవత్సరం సవరించే అధికారం ఆ శాఖకు ఉంటుంది. వీసా ఇంటిగ్రిటీ ఫీజు తోపాటు, ట్రంప్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ లో అమెరికాలోని వారు తమదేశంలోని వారికి పంపే రెమిటన్స్ లపై 1 శాతం ఎక్సైజ్ టాక్స్ కూడా ఉంది. అమెరికాలో ఉన్న, లేదా పనిచేస్తున్న విదేశీ పౌరుల నుంచి ఆదాయం పెంచడానికి ట్రంప్ సర్కార్ తీసుకున్న మరో చర్య ఇది.

# ఫీజుల సవరణ తప్పదా?

/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజనీరింగ్ సహా ఇతర వృత్తి విద్యా కో ర్సులకు ఈ ఏడాది పాత ఫీజులను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలలో ఈ ఏ డాదే ఫీజులు సవరించే అవకాశం కనిపిస్తోంది. ఫీజులు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వాలని పలు ఇంజనీరింగ్ కాలేజీ లు దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యా యస్థానం కొట్టివేసింది. ఫీజుల పెంపు కో సం ఇచ్చిన వినతులపై తెలంగాణ అడ్మిష న్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టిఎఎఫ్ఆర్‌సి) ఆరు వారాల్లో నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని హైకోర్టు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని ఉన్నత న్యాయస్థా నం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో హై కోర్టు తీర్పుపై న్యాయ సలహా తీసుకుని ముందుకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఈ ఏడాది పాత ఫీజుల ను కొనసాగించాలని నిర్ణయించిన ప్రభు త్వం ఫీజుల నిర్ధారణపై త్వరలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపింది.ఇ తర రాష్ట్రాల్లో అమలవుతున్న ఫీజులను ఆ కమిటీ పరిశీలిస్తుందని, వాటితోపాటు అ న్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సు ప్రీం కోర్టు, హైకోర్టుల ఆదేశాల మేరకు ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకుంటామ ని తెలిపింది. తాజా హైకోర్టు ఉత్తర్వుల నే పథ్యంలో త్వరగా నిపుణుల కమిటీ నియమించిఉన్నత న్యాయస్థానం నిర్దేశించిన ఆ రు వారాల్లోగా ఫీజులు ఖరారు చేయనున్న ట్లు సమాచారం. అయితే ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ముగిసింది. ఈనెల 18వ తేదీన మొ దటి విడత సీట్లు కేటాయించనున్నారు. సీ ట్లు పొందిన విద్యార్థులు జులై 18 నుంచి 22 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చే యాలి. వెబ్‌సైట్‌లో ఇంజనీరింగ్ బ్రాంచీ, కాలేజీ వివరాలతోపాటు ఫీజులు పొందుపరచాల్సి ఉండగా, ప్రస్తుత విద్యాసంవత్సరానికి పాత ఫీజులనే వెబ్‌సైట్‌లో పొందుపరించారు.

కౌన్సెలింగ్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు విద్యార్థులు పాత ఫీజులే చెల్లించాల్సి ఉంటుంది. తర్వాత ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడితే ఫీజులలో ఏమైనా మార్పులు ఉంటే ఆ మార్పులకు అనుగుణంగా ఫీజులు చెల్లించేలా షరతు విధించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరం(2025 - 26)లో సిబిఐటి వార్షిక ఫీజును రూ.2.23 లక్షలుగా ఉండనున్నది. ఈ మేరకు సిబిఐటి కాలేజీ వార్షిక ఫీజును రూ.2.23 లక్షలుగా తీసుకునేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. అయితే వసూలు చేసిన ఫీజులు పిటిషన్‌పై తుది తీర్పునకు లోబడి ఉండాలని స్పష్టం చేసింది. హైకోర్టు ఉత్తర్వులను పునఃసమీక్షించాలని హైకోర్టును కోరనున్నది. కాగా, రాష్ట్రంలో సిబిఐటి కాలేజీదే అత్యధిక ఫీజు.

రాష్ట్రంలో ఇంజనీరింగ్ మొదటి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా గురువారం(జులై 10) రాత్రి 12 గంటలకు కీలకమైన వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ముగిసింది. మొత్తం 95256 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకాగా, అందులో 94059 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. ఈసారి కొత్తగా జోసా తరహాలో ఈ నెల 13వ తేదీన మాక్ సీట్ కేటాయింపు చేయనున్నారు.ఈ నేపథ్యంలో మాక్ కౌన్సెలింగ్ కోసం 5663308 వెబ్ ఆప్షన్లు నమోదు కాగా, అందులో ఒక విద్యార్థి అత్యధికంగా 1051 వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. ఈ నెల 13న మాక్ సీట్ కేటాయింపు తర్వాత ఈ నెల 14, 15 తేదీలలో అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకునేందుకు అవకాశం కల్పించారు. ఈనెల 18వ తేదీన మొదటి విడత సీట్లు కేటాయించనున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు జులై 18 నుంచి 22 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు హైకోర్టులో చుక్కెదురయింది. ఫీజులు పెంచాలని దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఫీజుల పెంపు కోసం ఇచ్చిన వినతులపై ఫీజుల నియంత్రణ కమిటికి(టిఎఎఫ్ఆర్‌సి) ఆరు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించింది. ఫీజుల పెంచడాన్ని ప్రభుత్వ నిరాకరణను సవాల్ చేస్తూ సుమారు 11 ఇంజనీరింగ్ కళాశాలలు పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా శు క్రవారం మరోసారి విచారణ చేపట్టిన జస్టిస్ కె. లక్ష్మణ్ ధర్మాసనం ప్రైవేటు కళాశాలల పిటిషన్లు కొట్టివేసింది. మూడేళ్లకోసారి కళాశాలలను పరిశీలించి పెంపుపై నిర్ణయం తీసుకోలేదని, 15మంది సభ్యులు ఉన్న కమిటీ నిర్ణయంలో జాప్యమెందుకని కోర్టు టిఎఎఫ్ఆర్‌సిని ప్రశ్నించింది. దీంతో పాటు టిఎఎఫ్ఆర్‌సిపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదని, కౌన్సిలింగ్ పూర్తయ్యాక పిటిషన్‌లు వేయడం ఏమిటని కళాశాలలను సైతం ధర్మాసనం ప్రశ్నించింది. ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## కాళేశ్వరం కమిషన్ ముందు హాజరైన హరీష్‌రావు

జరిగాయన్నారు. ఆరు సార్లు క్యాబినెట్ ఆమోదం పొందిన డాక్యుమెంట్లు కమీషన్ కు అందించినట్లు తెలిపారు. అంతే కాకుండా మూడు సార్లు శాసన సభ ఆమోదం కూడా పొందిందన్నారు. లెజిస్లేచర్ అప్రూవల్ క్యాబినెట్ కంటే కూడా ఉత్తమం అని, ఆరు సార్లు క్యాబినెట్ అప్రూవల్ వివరాలు, మూడు సార్లు జరిగినఅసెంబ్లీ ఆమోదం, వాటి చర్చ వివరాలను కమిషన్ కు డాక్యుమెంట్లతో సహా అందజేసినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ కు అందించిన సమాచారాన్ని తమకూ ఇవ్వాలని కోరితే ఇవ్వడం లేదని, పారదర్శకంగా ఉండాలనుకున్నప్పుడు తమకు ఆ వివరాలు ఎందుకు ఇవ్వడం లేదో అర్థం కావడంలేదని ఆయన అన్నారు. కమిషన్ ను తప్పుదోవ పట్టించేలా వివరాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందనే అనుమానం తమకు ఉందనే అభిప్రాయాన్ని హరీష్‌రావు వ్యక్తం చేశారు.

## తెలంగాణలో మరో 18 దత్తత కేంద్రాలు

భరించనుంది. ఈ కేంద్రాల్లో సేవలందించేందుకు 228 మంది సిబ్బందిని అవుట్‌సోర్సింగ్ విధానంలో నియమించనున్నారు. ముఖ్యమంత్రి సంతకం అనంతరం ఈ ప్రాజెక్టు అమలు ప్రారంభమవుతుంది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని నిరాశ్రయ పిల్లల భద్రతకు, దత్తత ప్రక్రియ పారదర్శకతకు మరింత బలాన్ని చేకూర్చనుంది.

## ఇంజనీరింగ్ కళాశాలలకు హైకోర్టులో చుక్కెదురు

ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు హైకోర్టులో చుక్కెదురయింది. ఫీజులు పెంచాలని దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఫీజుల పెంపు కోసం ఇచ్చిన వినతులపై ఫీజుల నియంత్రణ కమిటికి(టిఎఎఫ్ఆర్‌సి) ఆరు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించింది. ఫీజుల పెంచడాన్ని ప్రభుత్వ నిరాకరణను సవాల్ చేస్తూ సుమారు 11 ఇంజనీరింగ్ కళాశాలలు పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా శుక్రవారం మరోసారి విచారణ చేపట్టిన జస్టిస్ కె. లక్ష్మణ్ ధర్మాసనం ప్రైవేటు కళాశాలల పిటిషన్లు కొట్టివేసింది. మూడేళ్లకోసారి కళాశాలలను పరిశీలించి పెంపుపై నిర్ణయం తీసుకోలేదని, 15మంది సభ్యులు ఉన్న కమిటీ నిర్ణయంలో జాప్యమెందుకని కోర్టు టిఎఎఫ్ఆర్‌సిని ప్రశ్నించింది. దీంతో పాటు టిఎఎఫ్ఆర్‌సిపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదని, కౌన్సిలింగ్ పూర్తయ్యాక పిటిషన్‌లు వేయడం ఏమిటని కళాశాలలను సైతం ధర్మాసనం ప్రశ్నించింది. ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసిం

## మయన్మార్‌లోని బౌద్ధ ఆరామంపై వైమానిక దాడి: 23 మంది మృతి

మయన్మార్‌లోని సెంట్రల్ సాగైంగ్ ప్రాంతంలోని బౌద్ధ ఆరామంపై జరిగిన వైమానిక దాడిలో ఆ ప్రాంగణంలో ఆశ్రమం పొందుతున్న కనీసం 23 మంది మరణించారని ప్రత్యేకవర్గాలు శుక్రవారం తెలిపాయి. దేశంలోని రెండో అతిపెద్ద నగరమైన మండలేకు వాయువ్యంలో 35 కిమీ. దూరంలో ఉన్న ఆశ్రమంలో జరిగిన సంఘటనపై మయన్మార్ సైన్యం ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. గతంలో, సైన్యం లక్ష్యాలపైనే దాడిచేస్తామని, ప్రతిఘటన దళాలను ఉగ్రవాదులని పేర్కొంది. ఫిబ్రవరి 2021లో ఎన్నికైన ఆంగ్‌సాన్ సూకీ ప్రభుత్వం నుండి సైన్యం అధికారాన్ని స్వాధీనం చేసుకున్నప్పటి నుండి మయన్మార్ అల్లకల్లోలంగా ఉంది. ఇది అంతర్యుద్ధానికి దారితీసింది. శాంతియుత ప్రదర్శనలను బలప్రయోగం ద్వారా అణచివేసిన తర్వాత సైనిక పాలనను వ్యతిరేకించే వారు ఆయుధాలు చేపట్టారు. మయన్మార్ దేశంలో ఇప్పుడు చాలా ప్రాంతాల్లో ఘర్షణ వాతావరణం ఉంది.

## ఢిల్లీలో విషాదం.. తెల్లవారుజామున కుప్పకూలిన భవనం

న్యూఢిల్లీ: ఉత్తర ఢిల్లీలోని ఆజాద్ మార్కెట్ సమీపంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో బారా హిందూ రావు ప్రాంతంలోని పుల్ మిథాయ్‌లోని టోక్రి వాలన్‌లో ఉన్న ఓ భవనం కుప్ప కూలిపోయింది. ఈ ఘటనలో ఒకరు మరణించారు. కూలిపోయిన భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో మూడు దుకాణాలు.. మొదటి అంతస్తులో గోడౌన్లు ఉన్నాయి. పోలీసు నివేదికల ప్రకారం.. ఈ ఘటనకు సంబంధించిన ఫోన్ కాల్ అందుకున్న బారా హిందూ రావు పోలీసులు.. వెంటనే ఢిల్లీ అగ్నిమాపక దళం, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(%చీణ=ఖీ%), సెంట్రలైజ్డ్ యాక్సిడెంట్ అండ్ ట్రామా సర్వీసెస్(%జూుూ%) అంబులెన్స్, ఢిల్లీ విపత్తు నిర్వహణ అథారిటీ(%ణణవీూ%), క్రైమ్ బృందానికి వెంటనే సమాచారం అందించి.. సహాయక చర్యల కోసం సంఘటన స్థలానికి తరలించారు.రెస్క్యూ బృందాలు శిథిలాల నుండి ఒక మృతదేహాన్ని బయటకు తీశారు. మృతు చెందిన వ్యక్తిని 45 సంవత్సరాల మనోజ్ శర్మగా గుర్తించారు. అతను గత 30 సంవత్సరాలుగా భవనంలోని ఓ దుకాణంలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇ ఘటనలో మరేవరికీ గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. కూలిపోయిన సమయంలో భవనం ముందు ఆపి ఉంచిన ట్రక్కు పూర్తిగా ధ్వంసమైంది. అయితే, సమీపంలో జరుగుతున్న మెట్రో నిర్మాణ పనుల కారణంగా ఈ ఘటన జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## 1996 బాంబు పేలుళ్ల కేసు.. 29 ఏళ్ల తర్వాత నిందితుడి అరెస్ట్




బెంగళూరు: 1996 కోయంబత్తూరు బాంబు పేలుళ్ల కేసులో దాదాపు మూడు దశాబ్దాలుగా తప్పించుకుని తిరుగుతున్న ప్రధాన నిందితుడు, సీరియల్ కిల్లర్ సాదిక్ రాజా అలియాస్ టైలర్ రాజాను ఎట్టకేలకు అరెస్టు చేశారు. కర్ణాటకలోని విజయపురలో తప్పుడు గుర్తింపుతో నివసిస్తున్న అతన్ని కోయంబత్తూరు పోలీసులు పట్టుకున్నారు. చామరాజనగర్ జిల్లాలోని గుండ్లుపేటకు చెందిన సాదిక్ రాజా 1996 పేలుడు తర్వాత పరారీలో ఉన్నాడు. పోలీసు వర్గాల ప్రకారం.. నిందితుడు ఒకే చోట ఉండకుండా పలు రాష్ట్రాలకు మారుతూ తప్పించుకు తిరిగాడు. మొదట తమిళనాడు నుండి బెంగళూరుకు, తరువాత హుబ్బళ్లికి, చివరికి విజయపురలో స్థిరపడ్డాడు. గత 12 సంవత్సరాలుగా, అతను కూరగాయల వ్యాపారిగా పనిచేస్తూ, మారు పేరుతో నివసిస్తూ, తక్కువ ప్రొఫైల్ జీవితాన్ని గడిపాడు. అతను హుబ్బళ్లిలో ఒక స్థానిక మహిళను కూడా వివాహం చేసుకున్నాడు. ఇది అతను సమాజంలో కలిసిపోవడానికి మరింత సహాయపడింది.సాదిక్ రాజా 1996 కోయంబత్తూరు పేలుడులో పాల్గొనడమే కాకుండా.. మధురై, నాగూర్ పేలుళ్లతో సహా ఇతర ప్రధాన సంఘటనలలో కూడా పాత్ర పోషించాడని దర్యాప్తులో వెల్లడైంది. అతనిని గుర్తించకుండా ఉండటానికి.. తన పేరు, గెటప్, నివాసాన్ని మారుస్తూ తిరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. చివరికి.. కోయంబత్తూరు పోలీసులు పక్కా విశ్వసనీయ నిఘా సమాచారం ఆధారంగా రంగంలోకి దిగి అరెస్టు చేశారు. చివరి దశ వరకు విజయపురలోని స్థానిక పోలీసులకు కూడా వివరాలను దాచిపెట్టి, ఈ ఆపరేషన్ అత్యంత రహస్యంగా నిర్వహించారు. తమిళనాడు ఉగ్రవాద నిరోధక దళం, కోయంబత్తూరు నగర పోలీసుల సంయుక్త బృందం ఈ ఆపరేషన్‌కు నాయకత్వం వహించింది. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఒక సీనియర్ పోలీసు అధికారి మాట్లాడుతూ.. "అరెస్టు నుంచి తప్పించుకునేందుకు సాదిక్ తన పేరు, నివాసాన్ని మార్చుకుంటూనే ఉన్నాడు. సంవత్సరాల తరబడి ట్రాక్ చేసిన తర్వాత, మేము చివరికి అతను ఉండే ప్రాంతాన్ని గుర్తించాం. విచారణ, ఇతర నిందితుల నుండి వచ్చిన ఇన్‌పుట్‌ల ద్వారా అతన్ని పట్టుకున్నాం" అని చెప్పారు. సాదిక్ రాజాను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ కోసం తమిళనాడుకు తరలించారు. 29 ఏళ్లుగా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన 2023లో స్థాపించబడిన ఉగ్రవాద నిరోధక దళాన్ని ముఖ్యమంత్రి ఎం కె స్టాలిన్ అభినందించారు.

సత్యమేవ జయతే



## ప్రతి గ్రామం లో ఎం ఆర్ పి ఎస్ జెండా.. ఎగురవేస్తాం.. పూడూర్ మండల్ ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..పూడూర్ మండలం లో మండల ఇంచార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ సమీక్షా సమావేశం నిర్వహించారు ఎం ఆర్ పి ఎస్

జెండా దిమ్మెలు లేని గ్రామం లలో దిమ్మెలు నిర్మించి జెండా ఆవిష్కరణ లు ఈ నెల చివరి వరకు జరుపుకోవాలని పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ అన్న గారు ఆదేశాలు జారి చేయడం జరిగింది కాబట్టి జెండా దిమ్మెలు లేని ప్రతి గ్రామం లో దిమ్మెలు నిర్మించి జెండా ఆవిష్కరణ చేయాలనీ ఇంచార్జి కిష్టయ్య మాదిగ పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు యేసు మాదిగ ఉపాధ్యక్షులు శేఖర్ మాదిగ దిలీప్ మాదిగ శ్రవణ్ మాదిగ సుధాకర్ మాదిగ ప్రదీప్ మాదిగ విజయ్ మాదిగ సంతోష్ మాదిగ సమావేశం లో పాల్గొన్నారు...

## సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సూపర్డెంట్ డాక్టర్ మురళీకృష్ణ గారు



సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ గా నూతనంగా విచ్చేసిన డా"మురళి కృష్ణ గారిని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి చేపట్టిన సూపర్డెంట్ డాక్టర్ మురళీకృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మరియు అభినందనలు తెలియజేసిన నేటివ్ ఇండియన్ ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి కృష్ణ మరియు సంగారెడ్డి జిల్లా స్వేరో స్పోక్ పర్సన్ మల్లేష్ గౌడ్ గారు . నేటివ్ ఇండియన్ ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని అన్నారు. అదే విదంగా సంగారెడ్డి జిల్లలో అన్ని రకాల పేద ప్రజలకు చేస్తున్న వారు సేవ కార్యక్రమాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృందంతో పాల్గొనడం జరింగింది.

## గర్భిణీ, బాలింతలు అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### - స్వయం సహాయక సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరాలి

### - శుక్రవారం సభలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆకుకూరలు, కూరగాయలు తృణధాన్యాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలని కలెక్టర్ కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కోతిరాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సభకు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు తమ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అన్నారు.

సుమారు 50 వేల ఖరీదు చేసే "ఆరోగ్య మహిళ" ఉచిత వైద్య పరీక్షలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలలకు ఒకసారి చేయించుకోవాలని సూచించారు. దీనివల్ల అనేక వ్యాధులను ముందస్తుగా గుర్తించి ప్రాణాపాయం నుండి తప్పించవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్షల ద్వారా ఏడాది కాలంలో 13 మంది మహిళలకు క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా మహిళా గ్రూపు సభ్యులు తప్పనిసరిగా ఈ సేవలు వినియోగించుకొని ఇతర మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు, పిల్లలకు అనేక సేవలు అందుతున్నాయని, ఆహారంతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారని, ఈ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తాయని, ఖర్చు పెట్టి బయట కొనవద్దని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను సంప్రదించినా ఈ మాత్రలను ఉచితంగా అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు నాలుగు ఉచిత వైద్య పరీక్షలతో పాటు టీఫా స్కానింగ్ చేయిస్తున్నామని తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరి పదో తరగతి, ఇంటర్ పూర్తి చేయాలని సూచించారు.

– శుక్రవారం సభ లక్ష్యాలు నెరవేర్చుతున్నాం.. : కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ జిల్లాలో ఏడాదికాలంగా నిర్వహిస్తున్న శుక్రవారం సభ ద్వారా అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుతున్నామని తెలిపారు. మహిళలకు కుటుంబ, ఆరోగ్య తదితర సమస్యలు ఏమున్నా శుక్రవారం సభలో వెల్లడించవచ్చని అన్నారు. ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య పరీక్షలు, ఆహార నియమాలు, పిల్లలు ఆరోగ్యం పై శుక్రవారం సభలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ వేణుమాధవ్ , సీడీపీవో సబిత, వైద్యారోగ్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## జులై 15న వికారాబాద్ జిల్లాకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ రాక........

**శుక్రవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా సమావేశం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన..**

**ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య..**

**పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు వికారాబాద్ జిల్లా ....**



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకు 6వేలు, వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 4వేలకు పెంచాలనీ డిమాండ్.జూలై 15న వికారాబాద్ జిల్లా కేంద్రంలో సభ నిర్వహించనున్నారు

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ వస్తారు కావున వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులు,వృద్ధులు, వితంతువులు, పెద్ద ఎత్తున పాల్గొనాలనీ పిలుపునిచ్చారు...మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సమస్యలపై పోరాటం ఉధృతం కాకంటే ముందే ప్రభుత్వంతో చర్చించాలి..

వికలాంగుల పెన్షన్ 6 వేలకు వృద్ధులు వితంతువుల చేయూత పెన్షన్ 4 వేలకు పెంచాలని కాంగ్రెస్ తమ మేనిఫెస్టో పెన్షన్ పై ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని ఇట్టి విషయమై మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దార్ల గర్జన పోరాటం ఉధృతం కాకంటే ముందే ప్రభుత్వంతో చర్చించి పెన్షన్ల పెంపుతో పాటు కొత్త పింఛన్లు మంజూరు చేసేలా ప్రత్యేక చొరవ..

సందర్భంగా విహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగ య్య మాట్లాడుతూ.. అన్ని అర్హతలు నుండి పెన్షన్లు రాక వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు అనేక అవస్థలు పడుతున్నారని, ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేయాలని, అర్హత కలిగిన వారికి వాహనాలు ఇతర పరికరాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

దివ్యాంగులు, చేయూత పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో మరో పోరాటానికి సిద్ధమయ్యామని, ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం తీవ్రతరం చేస్తామని అన్నారు. 18 నెలలుగా కొత్త పెన్షన్లు ఇవ్వకుండా, పెంచుతామన్న హామీ నెరవేర్చకుండా కాలయాపన చేయడం భావ్యం కాదని మండిపడ్డారు..

పోరాటాల ద్వారానే ఇదివరకు పెన్షన్ సాధించామని, మరల ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వికలాంగులు, ఆసరా పెన్షన్ దారులను ఏకం చేసి లక్షలాదిమందిని కదిలించి ఆగస్టు 13న ఎల్బీ స్టేడియం లో లక్షలాదిమందితో వికలాంగుల, చేయూత పెన్షన్ దార్ల గర్జన మహాసభ నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు..

ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ,

జిల్లా అధ్యక్షుడు శామ్ ప్రసాద్, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు సుధీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, మహిళా నాయకులరాలు పుష్ప రాణి, పద్మమ్మ, పరిగి ఇంచార్జి జ్ఞానేశ్వర్ గౌడ్, రాష్ట్ర ఉప అధ్యక్షుడు నల్ల రాజు, జిల్లా ఉప అధ్యక్షుడు బంటు వెంకటయ్య, ఉద్యగ సంఘాల అధ్యక్షుడు గౌస్ ఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల14 కలెక్టర్ కార్యాలయం ముందు కల్లుగీత కార్మికుల నిరాహార దీక్షను విజయవంతం చేయండి..



**తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎస్ ఆశన్న గౌడ్..**

సత్యమేవ జయతే/హత్నూర:కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14 న కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే నిరాహార దీక్ష ను కల్లుగీత కార్మికులు విజయవంతం చేయాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ పిలుపునిచ్చారు, సోమవారం హత్నూర మండలం దౌల్తాబాద్

రామాలయంలోని కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి

ఆశన్న గౌడ్, ముఖ్యఅతిథిగాహాజరై మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెట్టు మీది నుంచి పడి మరణించిన కల్లుగీత కార్మికుల ఎక్స్గ్రేషియా విడుదల చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం పూర్తయిన నేటికీ మంజూరు చేయలేదన్నారు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ. మరణించిన కల్లు గీత కార్మిక కుటుంబాలకు ఎక్సిగ్రేషియా మంజూరు చేయాలని, పెన్షన్ మంజూరు కోరుతూ నిరాహారదీక్ష చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈత తాటి చెట్ల పెంపకం జీవో560 ప్రకారం ఎకరాల భూమి ఇవ్వాలని, ఇప్పటికే జిల్లాలు ఇచ్చిన సొసైటీలకు భూమి పొజిషన్ చూపించాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న అరులైన కల్లుగీత కార్మికులకు టి ఎఫ్ టి లైసెన్సులు మంజూరుకు డిమాండ్ చేశారు, గ్రామాలలో అక్రమంగా నడుస్తున్న మద్యం బెల్టు షాపులను అరికట్టాలని, శాంపిల్స్ పేరుతో కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు చేస్తున్నదాడులను ఆపాలని

ఈత తాటి చెట్లను రియల్ ఎస్టేట్ పేరుతో నరికి వేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని. కల్లుగీత వృత్తికి రక్షణ కల్పించి గీత కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరుతూ చేపట్టిన నిరాహార దీక్షను అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా నాయకులు రాజా గౌడ్, కృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,లక్ష్మణ్ గౌడ్, సత్యనారాయణగౌడ్,రామ గౌడ్ నాగేష్ గౌడ్,శేఖర్ గౌడ్ బిక్షపతి గౌడ్,నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్లో కదం తొక్కిన గ్రానైట్ యజమానులు, కార్మికులు



సత్యమేవ జయతే – కరీంనగర్కరీంనగర్ : రాష్ట్ర ప్రభుత్వానికి నిరంతర ఆదాయవనరైన గ్రానైట్ పరిశ్రమ యజమానులు రోడ్డెక్కారు. పరిశ్రమ మనుగడ ప్రశ్నార్ధకమయ్యేలా రూపొందించిన జీ.వో. నెం 14, 16లను వెంటనే ఉపసంహరించుకోవాలని నగర వీధుల్లో కదం తొక్కారు. పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాల జీవనాధారం కోసం మూడేళ్ల కింద విడుదల చేసిన జీ.వో.నెం 4ను మరో రెండేళ్ళపాటు అమలు చేయాలంటూ శుక్రవారం నగరంలో మహార్యాలీ నిర్వహించారు.

స్థానిక మంకమ్మతోట పెట్రోల్ పంపు నుంచి మొదలైన ఈర్యాలీ నాకా చౌరస్థా, తెలంగాణ చౌక్, ప్రతిమ మల్టిప్లెక్స్ మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది వందలాది మంది గ్రానైట్ క్వారీల యజమానులు, వేలాది మంది కార్మికులు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఆనంతరం కలెక్టర్కు వినతిపత్రం అందజేసి, తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. కరీంనగర్ జిల్లా గ్రానైట్ క్వారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆసంఘం జిల్లా అధ్యక్షుడు ఐ. విజయభాస్కర్ మాట్లాడుతూ, ఈనెల 8న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోల ప్రకారం ప్రతి క్యూబిక్ మీటర్కు రూ.1,435 ప్రస్తుతం చెల్లిస్తున్న టాక్సీకి అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

మూడేళ్ళ క్రితమే రాయల్టీ పెంచగా, కరోనా అనంతరం ఎదురవుతున్న సమస్యలతో గ్రానైట్ పరిశ్రమ అచేతన స్థితికి చేరుకుందన్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 20శాతం టాక్స్ పెంచటంతో తమ పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయల్టీ చెల్లింపుతో పాటు గ్రానైట్ రవాణా చార్జీలు మొత్తం కలిపి అమ్మకం ధరలో 65శాతానికి పైగా ఖర్చవుతున్నట్లు ఆయన వాపోయారు. ప్రభుత్వం అందించే రాయితీలు కుదిస్తూ, పన్నులు మాత్రం ఇబ్బడి ముబ్బడిగా పెంచుతుండటంతో లాభాలు దేవుడెరుగు నష్టాలు మీద పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా ఎదురవుతున్న నష్టాలు భరించలేక వందల సంఖ్యలో క్వారీలు మూతపడ్డాయన్నారు. ఇదే సమయంలో గత ఏడాది కాలంగా ఆంధ్రప్రదేశ్తో పాటు కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాల్లో సైతం గ్రానైట్ పరిశ్రమను ఆదుకునేందుకు ప్రస్తుతమున్న పన్నులు తగ్గించి, 10శాతం మాత్రమే వసూలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీంతో తెలంగాణకు చెందిన బయ్యర్లు, కార్మికులు ఆయా రాష్ట్రాలకు తరలివెళ్తున్నారని అన్నారు.

జిల్లాలో 950కి పైగా గ్రానైట్ పరిశ్రమలు ఉండగా, ప్రస్తుత పరిస్థితుల్లో 60 నుంచి 70 మాత్రమే పనిచేస్తుండగా, ప్రభుత్వం ఈనెల 8న విడుదల చేసిన జీవోలతో ఇవి కూడా మూతపడే స్థితికి చేరుతున్నాయన్నారు. చతికిలపడుతున్న గ్రానైట్ పరిశ్రను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అనేక ఆటుపోట్ల నడుమ కొనసాగుతున్న ఈ పరిశ్రమ కోలుకోవాలంటే వెంటనే రాయల్టీ ఎత్తేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం చెల్లిస్తున్న సీనరేజీ ఫీజులో 40శాతం తగ్గించాలని, డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ఫండ్ కంట్రిబ్యూషన్ ను 20శాతం నుంచి 10శాతానికి తగ్గించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా 30 వేలకు పైగా కార్మికుల కుటుంబాలను పోషిస్తున్న ఈ పరిశ్రమను ఆదుకోకపోతే, ప్రభుత్వాదాయం తగ్గటంతో పాటు కార్మికుల కుటుంబాలు అంధకారంలో పడుతాయని ఆయన తేల్చిచెప్పారు.

ఈ ఆందోళన కార్యక్రమంలో జిల్లా గ్రానైట్ క్వారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు జీ సుధాకర్, తిరుపతిగౌడ్, వంశీకృష్ణతో పాటు నాయకులు సతీష్ రెడ్డి, కృష్ణ కాల్వ, జిత్తువ్యాస్, సురేష్ రెడ్డి, మల్లారెడ్డి, కన్నూరి సురేశ్ తో పాటు వంద మందికి పైగా గ్రానైట్ క్వారీల ఓనర్లు, 3వేల మందికి పైగా కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత.

హత్నూర :సత్యమేవ జయతే హత్నూర మండలం సిరిపురం గ్రామానికి చెందిన సారా యాదగిరి 60 వేలు, సారా రామా గౌడ్ 8 వేల 5వందలు, హనుమంతుల మంజులకు 27 వేలు, తిమ్మి అనురాధకు 22 వేలు సీఎం సహాయం నిది క్రింద మంజూరైన చెక్కులను శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పథకం ద్వారా పేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. లబ్ధి పొందిన బాధితులు ఈ ఆర్థిక సహాయ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్, సార నాగేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...




సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా... శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధి శివా రెడ్డి పేటలోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన, కళాశాలలో వివిధ విభాగాలకు ఎన్నికల్లో నాయకులుగా ఎంపికైన విద్యార్థినులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... విద్య పట్ల సానుకూల శక్తితో ముందుకు వెళ్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఎదగడానికి అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్ కావాలన్నా మంచి కలలను కనాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని ప్రతి విద్యార్థి శ్రద్ధ, నిబద్ధత, క్రమశిక్షణతో ఎన్ని సమస్యలు వచ్చిన వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని విద్యార్థుల ఉద్దేశించి కలెక్టర్ తెలిపారు. న్యాయ, వైద్య, ఐఐటి తరగతులు నిర్వహించేందుకు పరిపాలనపరంగా ఖచ్చితమైన చేయూతనందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

కళాశాలలో విద్యార్థులు చేపట్టిన మాక్ ఎన్నికల నిర్వహణ విధానంపై చేపట్టిన వీడియో ఎంతగానో ఆకట్టుకున్నది.

రాష్ట్రస్థాయి ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలకు ఘనంగా సన్మానం తో పాటు 10 వేల రూపాయల నగదు పారితోషికాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా కళాశాలలో ఎన్నికైన లీడర్లను కలెక్టర్ సన్మానించారు.

అనంతరం వసతి గృహంలోని భోజన శాలలో విద్యార్థినిలతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఉన్న బియ్యం, కందిపప్పు, రవ్వ నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినిలకు అందజేస్తున్న మెను వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కళాశాల ప్రిన్సిపల్ మహమూదా ఫాతిమా, రిటైర్డ్ డిఎండబ్ల్యూఓ హనుమంతరావు, స్థానిక నాయకులు హాఫీజ్, అబ్దుల్ బషీర్, వెంకట్ రెడ్డి, ఫక్రుద్దీన్, విద్యార్థినిల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు...

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సీపీఎం ధర్నా



సత్యమేవ జయతే – మధిరమధిర : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మధిర తాసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శులు మంద సైదులు, పడకంటి మురళి మాట్లాడుతూ.. అనర్హులను అర్హులుగా ఎంపిక చేసే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేదలను నమ్మించి ఇల్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు తమ పార్టీలోకి వస్తే ఇల్లు ఇస్తామని చెప్పడం బాధాకరమన్నారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు అధికారులు అర్హులను అనర్హులుగా, అనర్హులను అర్హులుగా తారుమారు చేస్తున్నారని తెలిపారు.

ప్రజా పాలన పేరుతో పాలన సాగిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల పర్యవేక్షణతో ప్రజాపాలన కాస్త అవినీతి పాలనగా రూపాంతరం చెందిందన్నారు. వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య, మండల నాయకులు ఓట్ల శంకర్‌రావు, గౌరరాజు ధనలక్ష్మి, బాజినేని వెంకట నరసయ్య, వాడిత్య లాలు, అంగడాల అమరయ్య నాయుడు, శ్రీరాములు, మిరియాల నాగేశ్వర్‌రావు, వడ్డాణపు మధు, ఎలిజాల గోపినాథ్, వజ్రమ్మ, మదర్, బి.ధనలక్ష్మి పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా అక్రమ డిప్యూటేషన్లు.. చోద్యం చూస్తున్న



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భీమదేవరపల్లి మండలంలో అక్రమ డిప్యూటేషన్లు కొనసాగుతున్నాయి. ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారుల ప్రోద్బలంతో యదేచ్ఛగా ఈ తంతు కొనసాగుతుంది. ఒక చోట విధులు నిర్వర్తించాల్సి ఉండగా డిప్యూటేషన్ పేరుతో మరోచోట విధులు నిర్వహిస్తున్నారు. వేతనం మాత్రం పనిచేయని చోటు నుండి తీసుకుంటున్నారు.

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు మేజర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో ఒకటి జేబీసీ, రెండు బిల్ కలెక్టర్ పోస్టులు ఉన్నాయి. బిల్ కలెక్టర్ లు ఒకరు సునీల్, మరొకరు నవీన్ విధులు నిర్వహించేవారు. అయితే డిప్యూటేషన్ పేరుతో సునీల్ ఏడాది క్రితం కమలాపూర్ వెళ్ళగా రెండు నెలల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. నవీన్ ఇదే డిప్యూటేషన్ పేరుతో ధర్మసాగర్ లో విధులు నిర్వహిస్తున్నాడు. కాగా జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న షాబాద్ మూడేళ్ల క్రితం డిప్యూటేషన్ పై కమలాపూర్ వెళ్ళాడు. ఇక్కడికి తిరిగి రావాలని చెప్పిన అతను రావడంలేదని అధికారులు బాహాటంగా మాట్లాడుకుంటున్నారు. ముల్కనూరులో విధులు నిర్వహించిన సమయంలో అవినీతికి పాల్పడ్డాడని, అతని లొసుగులు బయట పడతాయనే భయంతోనే ఇక్కడికి రావడం లేదని అధికారులు ముచ్చటించుకుంటున్నారు. దీంతో ముల్కనూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్లు లేకపోవడంతో, గ్రామంలో ఇంటి పన్ను, నల్ల పన్ను వసూలు చేసేవారు కరువయ్యారు.

ఇదిలా ఉండగా వంగర గ్రామపంచాయితీ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కేతమ్మ ను డిప్యూటేషన్ పై ఈ నెల ఒకటవ తేదీన ముల్కనూరు కు బదిలీ చేశారు. వంగర గ్రామంలో బిల్ కలెక్టర్ పోస్ట్ ను భర్తీ చేయకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామంలో బిల్ కలెక్టర్ గా పని చేస్తున్న రాజయ్యను ముల్కనూర్ కు డిప్యూటేషన్ పై వెళ్లాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేసినా, తాను అక్కడికి వెళ్లకుండా పావులు కదిపినట్లు తెలిసింది. చివరకు నేటి రోజున ముల్కనూరులో ఆయన జాయిన్ అయ్యాడు. ఏది ఏమైనా అక్రమ డిప్యూటేషన్ రద్దుచేసి గ్రామ పంచాయతీలో పాలన సజావుగా జరిగేలా చూడాలని మండల ప్రజలు జిల్లా కలెక్టర్ ను ముక్తకంఠంతో కోరుతున్నారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : మరిపెడ పురపాలక సంఘం పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణంలోని 9వార్డు లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ ల వివరాలను పరిశీలించారు. మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు, సాధారణ ప్రసవలను ప్రోత్సహించాలని, మాత శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలోని తొమ్మిదవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇంటిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. మరింత వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుందని ప్రభుత్వ సూచించిన దశలవారీగా నిర్మాణం పూర్తి అయిన ఇండ్ల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి బిల్లులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, హెల్త్ సబ్ సెంటర్స్‌లో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరం ఉన్నచోట వైద్య పరీక్షల క్యాంపు నిర్వహించాలని, ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీలు, మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాలలో పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహిస్తూ షెడ్యూల్ ప్రకారం శానిటేషన్ నిర్వహించాలన్నారు. అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ముందస్తుగా తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ కృష్ణవేణి, హౌసింగ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## భాషా పండితుల పదోన్నతుల వార్షికోత్సవ కార్యక్రమానికి శ్రీ భేరి రామచందర్ యాదవ్ గారిని ఆహ్వానించిన రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం

భాషా పండితుల పదోన్నతుల వార్షికోత్సవ కార్యక్రమానికి శ్రీ భేరి రామచందర్ యాదవ్ గారిని ఆహ్వానించిన రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : హైదరాబాద్ రవీంద్రభారతిలో జులై 15వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆర్ యూ పి పి టి ఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాషా పండితుల పదోన్నతుల వార్షికోత్సవ కార్యక్రమానికి పరిగి నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ను ఆహ్వానించడం జరిగింది. ఆహ్వాన పత్రం అందుకున్న బేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ ఇంత చక్కని కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. భాష అనేది చాలా గొప్ప నైనది అని భాష అనేది మనలోని భావవ్యక్తీకరణ అని అన్నారు తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి.. తపస్ నాయకులు బోనగిరి దేవయ్య, ఐల్నేని నరేందర్ రావు



సత్యమేవ్ జయతే – జగిత్యాల జగిత్యాల : ప్రభుత్వ విద్యను బలోపేతం చేద్దామని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయంగా పనిచేద్దామని తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఐల్నేని నరేందర్ రావు పిలుపునిచ్చారు. అర్బన్ మండలంలోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం ఆ సంఘ సభ్యత్వాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలు సుశిక్షితమైన ఉపాధ్యాయులతో చక్కని వసతులతో అందరికీ అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య , సంస్కారం లభిస్తుందన్నారు. విద్యార్థిని అన్ని రంగాల్లో ఆటలు పాటలు మానసిక స్థాయిలో అభివృద్ధి ప్రభుత్వ పాఠశాలల్లోని జరుగుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి అధునాతన పద్ధతులలో, కంప్యూటర్ ఆధారిత విద్య ఏఐ ఆధారిత విద్య సైన్స్ ల్యాబ్లు కంప్యూటర్ ల్యాబ్లను ప్రవేశపెట్టి, క్రీడా సామాగ్రిని అందజేసి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి బోధనకు సిద్ధం చేసిందన్నారు.

ప్రతి ఒక్కరు ప్రభుత్వ విద్య అభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనిచ్చి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా నాయకులు ప్రవీణ్ రావ్, రాజేందర్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



సత్యమేవ జయతే – హుజురాబాద్ హుజురాబాద్ : బీజేపీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తుర్పాటి రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగారని అన్నారు.

భారతీయ జనతా పార్టీ గ్రామ గ్రామాన విస్తరించడంలో బండి సంజయ్ కృషి ఎనలేనిదని కొనియాడారు. కార్యకర్తకు భరోసా కల్పించడంలో బండి సంజయ్ ముందుంటారన్నారు. అటు కేంద్రమంత్రిగా ఇటు కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా సక్రమంగా బాధ్యతను నిర్వహిస్తూ గొప్ప పేరు సంపాదించుకున్నారన్నారు. బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు 20 వేల సైకిళ్లను పంపిణీ చేయడం ఆయన గొప్ప మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, సీనియర్ నాయకులు నల్ల సుమన్, వాసు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి, కురిక్యాల, గట్టుభూత్కూర్ గ్రామాల్లో రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందన్నారు. ఒద్యారం ప్రభుత్వ పాఠశాలకు 43 ఇంచుల టీవీ, వాటర్ ప్యూరిఫైయర్, బీరువా, విద్యార్థులకు షూలు, స్పోర్ట్స్ డ్రెస్ అందజేసిన మాజీ సర్పంచ్ మునుకుంట్ల సంపత్‌ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శనైశ్వర ఆలయంలో టెంకాయలు పూజా సామాగ్రిని దక్కించుకున్న చర్ల శ్రీనివాస్



సత్యమేవ జయతే మోమిన్ పేట్ /:మండలం ఎన్కతల గ్రామ శ్రీ సద్గురు శంకర్ భారతి శనైశ్చర స్వామి దేవాలయం ఎన్కతల గ్రామంలోని ఆలయంలో శుక్రవారం రోజు నిర్వహించిన కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్మకం బహిరంగ వేలంపాట శాంతి కుమార్ ఆద్వర్యంలో వేలంపాట నిర్వహించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి నరెందర్ తెలిపారు. ఒక సంవత్సర కాలమునకు గాను రూపాయలు మూడు లక్షల యాభై వేలకు చర్ల శ్రీనివాస్ దక్కించుకున్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 85,000/– రూపాయలుఅధికముగా వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది జగన్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియాత్రణకు గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి..

**- కోనరావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని, నేరాల నియాత్రణయే లక్ష్యంగా గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారిస్తూ గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బీ గితే పోలీసులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న కేసులు, కోర్టు కేసులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకొని పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేశారు. కోనరావుపేట పోలీస్ స్టేషన్ ఎస్పీ శుక్రవారం తనిఖీ చేశారు.

అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క డ్యూటీలు వారికి ఉన్న సమస్యలు గురించి అడిగి తెలుసుకుని, రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్పీ గా మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తరచు గ్రామాలు పర్యటిస్తూ ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులు తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు.

బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది, అధికారులు పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడీ షీటర్స్, హిస్టరీ షీటర్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేస్తూ తరచూ తనిఖీ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నేరల నియంత్రణ పై చైతన్య పరచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు.

మల్కపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలసి మొక్కలు నాటిన అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టు ప్రారంభించి వారితో కలసి వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ రిపోర్టర్లకు బల్దియా చెక్

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : అక్రిడేటెడ్ జర్నలిస్టులను మాత్రమే జీహెచ్ఎంసీ ఆఫీసులోకి అనుమతిస్తామని స్టాండింగ్ కమిటీలో తీర్మానం.

గత కొంతకాలంగా అధికారులను బెదిరింపులతో వేధింపులకు గురి చేస్తున్న డిజిటల్ పేపర్, యుట్యూబ్, నకిలీ రిపోర్టర్లు.

బల్దియా పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారులను రిపోర్టర్లమంటూ కొందరు వేధిస్తున్నట్లు ఉన్నతాధికారులకు తెలిపిన అధికారులు.

ఇదే అంశంపై గత 15 రోజుల క్రితం సెంట్రల్ జోన్ డీసీపీకి ఫిర్యాదు చేసిన ఓ టౌన్ ప్లానింగ్ ఏసిపి.

దీంతో యుట్యూబ్ చానెల్స్, డిజిటల్ పేపర్ల రిపోర్టర్ల కు చెక్ పెట్టేందుకు నిర్ణయం తీసుకున్న స్టాండింగ్ కమిటీ.

కేవలం ప్రభుత్వం నుండి గుర్తింపు పొందిన పేపర్లకు, టీవీ ఛానల్స్ ను మాత్రమే అనుమతించాలని తీర్మానించిన స్టాండింగ్ కమిటీ..టీ..

## మాలలకు జరిగే అన్యాయం పై ప్రశ్నిస్తా : మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు




మాలలకు జరిగే అన్యాయం పై ప్రశ్నిస్తానని ఎస్సీ వర్గీకరణ ద్వారా రోస్టర్ విధానం లో గ్రూప్ 3 లోని మాలలకు జరిగే నష్టాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తానని రాష్ట్ర కార్మిక, ఉపాదికల్పన, ఫ్యాక్టరీల శాఖ మంత్రి వర్యులు డాక్టర్ శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.

ఈ రోజు వాసవి క్లబ్ లో జరిగిన మాల మహానాడు రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశానికి విశిష్ట అతిథి గా హాజరైన వివేక్ వెంకటస్వామి గారు మాట్లాడుతూ దళితుల రిజర్వేషన్లను 18% పెంచేలా తనవంతు కృషి చేస్తానని మాలల రాజ్యాంగ బద్ద హక్కుల కోసం మాట్లాడుతానని ఆయన పేర్కొన్నారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య గారు మాట్లాడుతూ రోస్టర్ విధానం అంతా లోపబూయిష్టంగా కుట్రపూరితంగా వర్గీకరణ పై వేసిన కమిటీ సభ్యులు అధికారులు రూపొందించారని దీని ద్వారా మాల విద్యార్థులు నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఉద్యోగులకు ప్రమోషన్లలో నష్టం జరుగుతుందని చెన్నయ్య పేర్కొన్నారు. గ్రూప్ త్రీ లోని 26 కులాలకు కేటాయించిన 5% శాతం రిజర్వేషన్ కూడా అందకుండా రోస్టర్ విధానాన్ని రూపొందించారని ఒక్క ఉద్యోగం కూడా మాలలకు రాకుండా కుట్ర చేశారని చెన్నయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు అందుకు ఇటీవల విడుదలైన శాతవాహన యూనివర్సిటీ మరియు అసిస్టెంట్ డెంటల్ ప్రొఫెసర్ పోస్టులే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగమల్లేశ్వరి, రైట్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షులు రాజు వస్తాద్, మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, మాల విద్యుత్ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు విజయభాస్కర్ మాల ఉద్యోగ సంఘం అధ్యక్షులు కోటేశ్వరరావు, మాలల ఐక్య వేదిక అధ్యక్షులు కర్ణం కిషన్ మాల మహానాడు మహిళా విభాగం అధ్యక్షురాలు సరళ, మృత్తిదారుల సంఘం జాతీయ అధ్యక్షులు ఎత్తపు కేశవులు, రాష్ట్ర నాయకులు వివిధ జిల్లాల అధ్యక్షులు రాజేష్ ఆనంపల్లి ఎల్లయ్య లకుమాల మధుబాబు ఏం రంజిత్ కుమార్ ,దేవిదాస్ మల్లేష్ తదితరులు మాట్లాడారు.

– సమావేశంలో ఈ క్రింది తీర్మానాలను ప్రవేశపెట్టారు

1) ఎస్సీ వర్గీకరణ ద్వారా రోస్టర్ విధానంలో మాలలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు రోస్టర్ విధానాన్ని సవరించాలి.

2) చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం దళితులకు 18 శాతం రిజర్వేషన్లు వెంటనే పెంచాలి

3) డాక్టర్ అంబేద్కర్ అభయాస్తాన్ని వెంటనే ప్రారంభించాలి.

4) రాష్ట్రంలో ఇండ్లు లేని మాలలు అందరికీ ఇండ్లను వెంటనే మంజూరు చేయాలి.

5) ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలిలి

భవిష్యత్ కార్యాచరణ.

1) జూలై నెల 28 న అన్ని జిల్లాల కలెక్టర్లకు రోస్టర్ విధానాల్లో జరిగిన అన్యాయంపై వినతి పత్రాలు అందించాలి. 2) ఆగస్టు 11న మాల అమరవీరుల సంస్మరణ సభలను అన్ని జిల్లా మండల కేంద్రాల్లో నిర్వహించాలి.

3) ఆగస్టు 23 న డాక్టర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన వ్యక్తంచేసి డాక్టర్ అంబేద్కర్ గారికి వినతి పత్రం అందించాలి.

## జనాభా నియంత్రణ ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి : కలెక్టర్ డాక్టర్ సత్య శారద

సత్యమేవ జయతే – వరంగల్ వరంగల్ : అధిక జనాభా వల్ల కలిగే అనర్థాలు, జనాభా నియంత్రణ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ జనాభా దినోత్సవంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనాభా నియంత్రణ అదుపులో లేకపోతే భావితరాలకు శాపంగా మారి అన్ని రంగాలపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. అలాగే లింగ అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు వస్తాయన్నారు. వనరులు సరిపోక సమస్యలు ఉద్భవిస్తాయని తెలిపారు.

జనాభాను నియంత్రణలో ఉంచడానికి బాలికల విద్యను ప్రోత్సహించి బాల్య వివాహాలను నిర్మూలిం చాలన్నారు. గర్భ నిరోధక పద్ధతులపై అవగాహన కల్పించి ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించాలన్నారు. వైద్య, ఆరోగ్య శాఖతోపాటు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలలో జనాభా పెరుగుదల వలన వచ్చేసమస్యలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జనాభా నియత్రణకు కృషిచేసిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని సన్మానించారు.

అలాగే కుటుంబ నియంత్రణ పద్దతులు పాటించిన దంపతులకు రూ.1000 ప్రోత్సాహక బమతిని కలెక్టర్ అందచేశారు. ఈ




కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, డిప్యూటీ డీఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ఆర్ఎంవో డాక్టర్ శశికుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్‌సింగ్, వైద్యాధికారులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్ ఆలీ నవాజ్ జంగ్ బహదూర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : ప్రతి ఇంజినీర్ నవాబ్ ఆలీ నవాజ్ జంగ్ బహదూర్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను అనుసరించాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ఇంజినీర్ నవాబ్ ఆలీ నవాజ్ జంగ్ బహదూర్ 148వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ విద్యుత్తు భవన్‌లో ఆయన చిత్ర పటానికి సీఎండీ వరుణ్‌రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ ఆలోచన సరళిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క ఇంజినీర్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు.

ప్రణాళిక ప్రకారం సబ్ స్టేషన్ కట్టడాలలో నాణ్యత ప్రమాణాలను పాటించి, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా ఉండాలని అన్నారు. ప్రతి పనికి నిర్వహణ ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజల దాహర్తిని తీర్చే హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ చెరువుల రూపకల్పన నవాబ్ ఆలీ ప్రతిభ అని అభివర్ణించారు. నవాజ్ జంగ్ పేరు మీద నిజామాబాద్ లోని ఆలీసాగర్ ప్రాజెక్టుకు నామకరణం చేశారని అన్నారు. హైదరాబాద్ ఆర్ట్స్ కాలేజీ, ఉస్మానియా హాస్పిటల్, జూబ్లిహాల్ డిల్లీలోని హైదరాబాద్ హౌస్ తదితర ఎన్నో చారిత్రాత్మక కట్టడాలను నిర్మించి ప్రజల అవసరాలను తీర్చారని ప్రశంసించారు.తెలంగాణ సమాజ వికాసానికి ఎనలేని కృషి చేసిన నవాబ్ జంగ్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆసియా ఖండంలోనే నిజాం సాగర్ డ్యాం భిన్నమైన పద్దతిలో నిర్మించిన ఘనత కేవలం నవాబ్ ఆలీకి దక్కుతుందని అన్నారు. ఆయనను ఇప్పటికి స్మరించుకుంటున్నామంటే అందుకు ఆయన కట్టిన కట్టడాలే సజీవ సాక్షాలని కీర్తించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సి. ప్రభాకర్, సిఈలు బి. అశోక్ కుమార్, టి. సదర్ లాల్, కె.తిరుమల్ రావు, రాజు హన్, రవీంద్రనాథ్, వెంకటరమణ, ఆర్.చరణ్‌దాస్, జాయింట్ సెక్రటరి కె.రమేష్, కంపెనీ సెక్రటరీ కె. వెంకటేశం, జియంలు వాసుదేవ్, సత్యనారాయణ, అన్నపూర్ణ, శ్రీనివాస్, ఇంజనీర్స్, అకౌంట్స్, పి అండ్ జీ, ఆర్టిజన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరునికి సమాన హక్కులు




సత్యమేవ జయతే – నారాయణపేట నారాయణపేట : నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ, లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఊట్కూర్ మండలంలోని తిమ్మారెడ్డిపల్లె తండాలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్, డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి మాట్లాడారు.

రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందన్నారు. రాజ్యాంగ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలు హక్కులను నిర్భయంగా పొందగలుగుతారని తెలిపారు. సమాజంలో పేద, ధనిక అనే తేడా లేకుండా అందరూ సమానత్వంతో జీవించేందుకు రాజ్యాంగం హక్కు కల్పించిందన్నారు.

పేదరిక నిర్మూలన, సంక్షేమ పథకాలు, పోక్సో చట్టాలు, సామాజిక భద్రత వంటి చట్టాల గురించి వివరించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలు ఉచిత న్యాయాన్ని పొందగలుగుతారని సూచించారు. ఉచిత న్యాయ సలహాల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యలను వివరిస్తే సంస్థ ద్వారా పరిష్కార మార్గం లభిస్తుందని వివరించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శులు అరుణ, జ్యోతి, ఏఎస్సై సాయిబాబా, పార లీగల్ వాలంటీర్లు ఉమ, వర్ష, అంజమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జనవరి 26 వరకు యాదాద్రి 5వ యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తి : నవీన్ మిట్టల్




సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని 5వ యూనిట్ పనులను జనవరి, 2026 నాటికి పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో గల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను రాష్ట్ర జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్‌తో కలిసి సందర్శించారు. విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌ను, పవర్ స్టేషన్‌కు బొగ్గు సరఫరా చేసే మార్షలింగ్ యార్డును, కూలింగ్ టవర్లు, స్విచ్ యార్డ్, తదితర యూనిట్లను ప్రిన్సిపల్ సెక్రెటరీ పరిశీలించారు. వైటీపీఎస్ సమావేశ కార్యాలయంలో ఇంజినీరింగ్, బీహెచ్ఈఎల్, జెన్‌కో అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.. జనవరి నుండి విద్యుత్‌కు ఏర్పడే డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని అనుకున్న సమయానికంటే ఒక నెల ముందుగానే 5వ యూనిట్ పనులు పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే టౌన్‌షిప్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్ మాట్లాడుతూ.. వైటీపీఎస్‌కు వచ్చే రోడ్లు, అంతర్గత రహదారులను అభివృద్ధి చేయాలన్నారు. ప్రాజెక్ట్ ఆవరణలోని స్క్రాప్‌ను తొలగించాలని చెప్పారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని రైల్వే పనులు చేపట్టాలని, 2047 విజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ బొగ్గు మెకానిజాన్ని రూపొందించాలని సూచించారు.

బీహెచ్ఈఎల్ పవర్ డైరెక్టర్ తీజేందర్ గుప్తా మాట్లాడుతూ.. బీహెచ్ఈఎల్ తరఫున ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా అధికారులు ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, వైటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ రమేశ్ బాబు, కోల్ డైరెక్టర్ నాగయ్య, సివిల్ డైరెక్టర్ అజయ్, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, థర్మల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మయ్య, సివిల్ సీఈ శ్రీనివాసరావు, బీహెచ్ఈఎల్ సీఈ సురేశ్, ఈడీ వినోద్ జాకబ్ పాల్గొన్నారు

## కూతురుకు ఇల్లు గిఫ్ట్ డీడ్.. కొడుకుపై మెయింటెనెన్స్ కేసు




సత్యమేవ జయతే - మునుగోడు మునుగోడు : ఉన్న ఇల్లుని కూతురు పేరు మీద గిఫ్ట్ డీడ్ చేసి తమను పట్టించుకోవడం లేదని, తన ఇల్లు తనకే ఇప్పించాలని కోరుతూ కొడుకుపై ఆర్డీఓ ఆర్డర్ తెచ్చుకున్న సంఘటన నల్లగొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామంలో చోటుచేసుకుంది. దీంతో బాధిత కుటుంబం న్యాయం చేయాల్సిందిగా కోరుతూ శుక్రవారం గ్రామ పంచాయతీ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టింది. వివరాలు ఇలా ఉన్నాయి. సింగారం గ్రామానికి చెందిన కోడి చంద్రయ్యకు కొడుకు రాములు, కూతురు అలివేలు ఉన్నారు. ఇరువురికి వివాహాలయ్యాయి.

అయితే ఇటీవలి కాలంలో కొడుకు రాములు తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని పేర్కొంటూ తండ్రి చంద్రయ్య ఆర్డీఓకు ఫిర్యాదు చేశాడు. కూతురుకు ఇల్లు గిఫ్ట్ డీడ్ చేయడంతో కొడుకు ఇల్లు ఖాళీ చేయాల్సిందిగా ఆర్డర్ కాపీ తెచ్చుకున్నాడు. 28 సంవత్సరాలుగా ఉమ్మడిగా నివాసం ఉంటున్న తమను పిల్లలతో సహా బయటకు పంపితే బ్రతికేది ఎట్లా అని కొడుకు రాములు ఆవేదన వ్యక్తం చేశాడు. చిన్నపిల్లలు ఉన్నారని చెప్పినా వినకుండా పదేపదే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఇల్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు తెలిపాడు. ఈ విషయంపై నల్లగొండ సివిల్ కోర్టును ఆశ్రయించడంతో పాటు జిల్లా కలెక్టర్‌కు అప్పీల్ చేసినట్లు చెప్పాడు. వాస్తవాలు విచారించి తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నాడు.

## సీఎం ఇలాకాలో ఆంధ్రా కాంట్రాక్టర్లు.. నాణ్యత లేని బీటి రోడ్లు..



సత్యమేవ జయతే - కోడంగల్ కోడంగల్ : సీఎం ఇలాకాలో ఆంధ్రా కాంట్రాక్టర్లు నాణ్యత లేని బీటి రోడ్లు చేపడుతున్నారని మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ ఆరోపించారు. ఈ సందర్భంగా అయన శు క్రవారం విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని గోక పస్లాబాద్, బోడమర్రి తండా గ్రామానికి వేసిన రోడ్లు నాణ్యత లేకుండా ఉన్నాయని, స్థానిక కాంగ్రెస్ నాయకులు కానీ, తిరుపతి రెడ్డి కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.

నియోజకవర్గంలో వేస్తున్నటువంటి బీటీ రోడ్లను ఆంధ్ర కాంట్రాక్టర్లకు 20 శాతం కమిషన్‌కు కట్టబెడితే వాళ్ళు రోడ్లు అధ్వాన్నంగా నాణ్యత లేకుండా వేస్తున్నారని తెలిపారు. స్థానిక నాయకులకు,కార్యకర్తలకు పదవులు ఇవ్వకుండా ఆంధ్రా కాంట్రాక్టర్ల జెసిబిల కింద, టిప్పర్ల కింద కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను లేబర్లుగా పెట్టుకొని కమిషన్లకు కక్కుర్తి పడుతున్నట్లు ఆరోపించారు. కొడంగల్ ప్రజలను ఆంధ్ర నాయకుల లేబర్లుగా పెట్టుకొని రోడ్లను అధ్వాన్నంగా నాణ్యత లేకుండా వేస్తున్నారు అని అన్నారు. వెంటనే రోడ్డు నాణ్యత పెంచి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, లేని యెడల భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల ఎంపీటీసీ సంఘాల అధ్యక్షుడు కేశవరెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటమ్మ, పకిరప్ప ముదిరాజ్, సంఘ అధ్యక్షుడు తోక ఆశప్ప, మాజీ సర్పంచ్‌లు భీములు, రాజు యాదవ్, కర్రే మహిపాల్, బాలరాజ్, రమేష్, అప్పి రాజ్, వెంకటయ్య తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి : హుస్నాబాద్ ఎస్ఐ




సత్యమేవ జయతే - హుస్నాబాద్ హుస్నాబాద్ : ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శుక్రవారం మానవ అక్రమ రవాణా, మహిళల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల్ని విద్యాలయాలకు పంపుతున్నారని ఆ విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. చదువులు ఇష్టంతో సాగిస్తే అనుకున్న స్థానానికి చేరుకునేందుకు సులువు అవుతుందని ఈ విషయాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని ఎస్ఐ లక్ష్మారెడ్డి అన్నారు. చదువుకునే వయసులో సోషల్ మీడియాలో మత్తులో పడి విద్యార్థులు తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని, మాయమాటలను నమ్మి ప్రేమ అనే పేరుతో మోసపోవద్దని ఎస్ఐ సూచించారు. ఎవరైనా వేధించిన, ఇబ్బందుల గురి చేసిన పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. గంజాయి తదితర మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలని వాటికి బానిసలు కాకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఎస్సై లక్ష్మారెడ్డి అన్నారు.

## అప్పులు కుప్పలవుతున్నాయి.. బిల్లులు మాత్రం రావడం లేదు.. పోరుకు సిద్ధమవుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు



సత్యమేవ జయతే - రంగారెడ్డి రంగారెడ్డి : పెండింగ్ బిల్లుల కోసం మధ్యాహ్న భోజన కార్మికులు పోరుకు సిద్ధమవుతున్నారు. అప్పులు చేసి పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేస్తున్న కార్మికులకు బిల్లులు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మధ్యాహ్నం భోజనం తయారు చేసే కార్మికులు కూరగాయలు పప్పు ఉప్పు కోడిగుడ్లు వంటి కొనుగోలు చేసి విద్యార్థులకు సకాలంలో భోజనాలు పెడుతున్నారు కానీ వారికి బిల్లులు మాత్రం సమయానికి చేతికిందడం లేదు. దీంతో అప్పులు చేయవలసి వస్తుంది గతేడాది కాలంగా మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు రాక వేతనాలు కూడా రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

దీంతో కార్మికులు పోరాటకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగానే సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్రహీంపట్నం ఎంఈఓ కార్యాలయానికి తాళం వేశారు. తమ బిల్లులు చెల్లించే వరకు తాళం తీయమని ధర్నా దిగారు. బిల్లులు చెల్లించే వరకు ఆందోళన చేయాలని కార్మికులు నిర్ణయించారు. కానీ ప్రభుత్వం బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని, ప్రధానోపాధ్యాయులు మాత్రం మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. అలాగే వారంలో మూడుసార్లు కోడిగుడ్లు కూడా పెట్టాల్సి ఉంటుంది. వీటన్నింటికీ మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేయక తప్పడం లేదు. బిల్లుతోపాటు కార్మికులకు ఇచ్చే వేతనాలు కూడా ఇవ్వడం లేదని, తాము వెట్టిచాకి వస్తుందని మధ్యాహ్నం భోజన కార్మికులు వాపోతున్నారు.

- జిల్లాలో 2400 మంది కార్మికులు..

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన అందించడం కోసం సుమారు 2400 మంది పనిచేస్తున్నారు. మధ్యాహ్న భోజనం కోసం ప్రభుత్వం బియ్యం మాత్రమే సరఫరా చేస్తుంది. కూరలు, కోడిగుడ్లు వంటివి కార్మికులు తయారు చేయాల్సి ఉంది. వీడికి సంబంధించిన బిల్లులను అలాగే కార్మికులకు వేతనాలు కూడా ప్రతి నెల ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ సంవత్సరాల తరబడి బిల్లులు ఇవ్వకపోవడంతో అప్పుల పాలు అవుతున్నారు.

- ప్రభుత్వం ఇచ్చేది రూ.5.. మార్కెట్లో గుడ్డు రూ.7

మధ్యాహ్న భోజనంలో భాగంగా వారానికి మూడుసార్లు విద్యార్థులకు కోడిగుడ్లు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్డు ధర రూ.7 ఉంది. ఒక గుడ్డు కార్మికులు రూ.2 అదనంగా ఇవ్వాల్సి వస్తుంది. అలాగే కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరగడంతో ప్రభుత్వం ఇచ్చే మెనూ ధర ఏమాత్రం సరిపోవడం లేదని కార్మికులు వాపోతున్నారు.

- జాడ లేని రాగి జావా

గత ప్రభుత్వాలయంలో విద్యార్థులకు రాగిజావను అందించే వారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ఇప్పటివరకు రాగి జావా ఇవ్వడం లేదు. మరోవైపు ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో పలు రకాల మెనూ ఇచ్చింది. కానీ మెనూ ప్రకారం బిల్లులు ఇవ్వడం లేదని కార్మికులు వాపోతున్నారు. సకాలంలో బిల్లును చెల్లిస్తే మరింత నాణ్యమైన భోజనాన్ని అందిస్తామని మధ్యాహ్న భోజన కార్మికులు కోరుతున్నారు.

- కోట్లలో బకాయిలు

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ.3 నుంచి రూ.4 కోట్ల బిల్లులు బకాయిలు చెల్లించాల్సి ఉంది. అలాగే కార్మికుల వేతనాలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఖర్చులు కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది, పది తరగతులకు బిల్లులు ఇవ్వాల్సి ఉంది. కోట్ల రూపాయల్లో బకాయిలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని కార్మికులు వాపోతున్నారు.

- వెంటనే బకాయిలు చెల్లించాలి..

జిల్లావ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాల బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకురాలు స్వప్న డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించే వరకు ఆందోళనలను కొనసాగిస్తాన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలకు ఉపాధి పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగించిన ప్రభుత్వం వారికి సకాలంలో బిల్లులు చెల్లించక అప్పుల పాలు చేస్తున్నదని విమర్శించారు.

## సైబర్ నెరగాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సిఐ వెంకట్ .



సత్యమేవ జయతే మోమిన్ పేట: సైబర్ నెరగాలతో ప్రజలు అప్రమంతంగా ఉండాలని మోమిన్పేట్ సీఐ వెంకట్ అన్నారు మోమిన్ పేట్ మండలంలో సిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో ఓటిపిలు వచ్చిన వెంటనే వాటిని ఓపెన్ చేయరాదని ఆయన తెలిపారు మోమిన్ పేట్, మర్పల్లి, నవపేట్ మర్పల్లి పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకే పోలీసు వ్యవస్థ ఉందన్నారు. పోలీస్ స్టేషన్ ల యందు ఆన్లైన్ సైబర్ క్రైమ్ నేరాలకు సంబంధించిన వివిధ ఫిర్యాదులు రాగా అట్టి ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి వాటిని చేదించామన్నారు. మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారి ఆధ్వర్యంలో ఆర్టికేసులలో డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తుల అకౌంట్లో హెూల్డ్ చేసి మరియు అట్టి అకౌంట్ లో నుండి డబ్బులు రికవరీ చేసి ఫిర్యాదుదారులకు తమ అకౌంట్లో జమ చేయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మోమిన్ పేటకు చెందిన శివకుమార్ తన ఫోను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించి తన అకౌంట్లో ఉన్నటువంటి 1, 44000/- వేల రూపాయలను తమ అకౌంట్లో ట్రాన్స్ఫర్ చేసుకోవడం జరిగింది ఇట్టి విషయమై శివకుమార్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఇందులో 1,44,000/- వేల రూపాయలు ఇవ్వడం జరిగింది 64,000 రిఫండ్ కావడం జరిగింది మిగతా 80 వేల రూపాయలు కోర్ట్ ఆర్డర్ పెండింగ్ లో ఉంది. మోమిన్ పేటకు చెందిన శివశంకర్ రెడ్డి కి ఇన్సూరెన్స్ రెన్యువల్ అని ఫోన్ రాగా తొమ్మిది వేల రూపాయలు ఫోన్ పే చేయడం జరిగింది. అది ఫ్రాడ్ కాల్ అని గ్రహించి 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయడం జరిగింది. తమ తొమ్మిది వేల రూపాయల్లో హెూల్డ్ అవ్వగా 9000 రూపాయలను రిఫండ్ చేయించడం జరిగింది. మర్పల్లికి చెందిన రాజు తన ఫోన్ పోవడంతో తన అకౌంట్లో నుండి లక్ష రూపాయలు పోయినవి 1930 కి కాల్ చేసి లక్ష రూపాయలు హెూల్డ్ చేయించి లక్ష రూపాయలను రిఫండ్ చేయించడం జరిగింది.మర్పల్లికి చెందిన ఆసిఫ్ అలీ తనకు వాట్సప్లో వచ్చినటువంటి లింకును క్లిక్ చేయగా 2,52,000/- వేల రూపాయలు పోగొట్టుకోవడం జరిగింది. అందులో 25 వేల రూపాయలు హెూల్ లో ఉండగా రిఫండ్ చేయించడం జరిగింది.మర్పల్లికి చెందిన బ్రాహ్మం 27 వేల రూపాయలను ఇన్స్టాగ్రామ్ లో ధని లోన యాప్ ఇన్స్టాల్ చేయగా తన యొక్క 27,000/- రూపాయలు పోయినవి. అందులో 9600 హెూల్ లో ఉండగా రిఫండ్ చేయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మర్పల్లి కి చెందిన మల్లయ్య అతనికి వాట్సప్ లో వచ్చినటువంటి లింకును క్లిక్ చేయగా 90 వేల రూపాయలు పోగొట్టుకోవడం జరిగింది.భాగంగా 35 వేల రూపాయల హెూల్డ్ లో ఉండగా 20,000 రిఫండ్ చేయించడం జరిగింది. నవాబ్ పేటకు చెందిన అరవింద్ రెడ్డి ఆన్లైన్లో గేమ్ ఆడి 1,20,000 పోగొట్టుకున్నాడు అందులో 90000/- హెూల్డ్ లో ఉండగా 60,000/-వేల రూపాయలు రిఫండ్ చేయించడం జరిగింది. 30 వేల రూపాయలు కోర్ట్ ఆర్డర్ పెండింగ్లో ఉంది. ప్రజలు ఎటువంటి గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చిన ఫోన్ కాల్స్ కు మరియు పార్ట్ టైం జాబులకు సంబంధించిన ఫోన్ కాల్స్ కు ప్రజలు తమ సమాధానం ఇచ్చేటప్పుడు తమ యొక్క బ్యాంకు వివరాలు గానీ తమ ఎటిఎం వివరాలు గానీ ఎవరికి చెప్ప కుండ గోప్యంగా ఉంచుకోవాలని తెలిపారు. వాట్సాప్ లలో వచ్చినటువంటి లింకులను క్లిక్ చేయకూడదు, ఏపీకే ఫైల్స్ లను కూడా తెరవకూడదు, ఈ విధంగా తమ వ్యక్తిగత వివరాలను ఎవరికి షేర్ చేయకూడదు. గుర్తు తెలియని వ్యక్తులతో తమ బ్యాంకులో వివరాలు చెప్పకూడదన్నారు. మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ వెంకట్ ప్రజలకు అవగాహన చేయడం జరిగింది. బాధితులకు జరిగినటు వంటి విషయాలను తెలుసుకొని బాధితులకు తమ చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. బాధితులు తమ డబ్బులు తమకు రావడంతో ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటివరకు మోమిన్ పెట్ సర్కిల్ లో 42,58,555/- రూపాయలు సైబర్ క్రైమ్ ద్వారా పోగొట్టుకోవడం జరిగింది. అందులో 10,46,883/- రూపాయలు ఓల్డ్ ఉండగా 8,65,778/- రూపాయలు రిఫండ్ చేయించడం జరిగింది. రూపాయలు 1,81,005/- రిఫండ్ పెండింగ్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ సర్కిల్ సైబర్ వారియర్ ఎండి జావిద్ పాషా, %ూజ%-6779 అనిల్, %ూజ%- 9691 పాల్గొన్నారు.

## కర్నాటక కాంగ్రెస్‌కు హైకమాండ్ షాక్ సిద్దరామయ్య, డీకేకు రాహుల్ నో అపాయింట్‌మెంట్



కర్నాటక రాజకీయాలు రసవత్తరంగా మారాయి. సీఎం సిద్దరామయ్య , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు ఊహించని షాకిచ్చింది కాంగ్రెస్ హైకమాండ్ . మూడు రోజుల పాటు సిద్దరామయ్య , డీకే ఢిల్లీలో క్యాంప్ వేశారు, అయినప్పటికి ఇద్దరు నేతలకు రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ లభంచలేదు. ఇద్దరి %కర్నాటక రాజకీయాలు రసవత్తరంగా మారాయి. సీఎం సిద్దరామయ్య , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు ఊహించని షాకిచ్చింది కాంగ్రెస్ హైకమాండ్ . మూడు రోజుల పాటు సిద్దరామయ్య , డీకే ఢిల్లీలో క్యాంప్ వేశారు, అయినప్పటికి ఇద్దరు నేతలకు రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ లభంచలేదు. ఇద్దరి తీరుపై రాహుల్ తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. అంతర్గత కలహాలు మంచిదికాదని హైకమాండ్ స్పష్టం చేసినట్టు చెబుతున్నారు.రాహుల్‌ను కలవకుండానే బెంగళూరుకు సిద్దరామయ్య, డీకే శివకుమార్ చేరుకున్నారు. 2028లో కూడా తానే సీఎం అభ్యర్థి అంటూ సిద్దరామయ్య చేసిన వ్యాఖ్యలపై స్పందించడానికి నిరాకరించారు డీకే. పార్టీని పటిష్టం చేయడమే తన లక్ష్యమన్నారు. ఆయన తనకు నచ్చిన స్టేట్‌మెంట్ ఇచ్చుకోవచ్చు. పీసీసీ అధ్యక్షుడిగా పార్టీని పటిష్టం చేసే బాధ్యతలు నాకు అప్పగించారు. ప్రభుత్వంతో పాటు పార్టీ ప్రయోజనాలను కాపాడడం నా బాధ్యత. నన్ను పదవి నుంచి తొలగించాలని అంటున్న వాళ్లనే ఆవిషయం అడగండి.. కాంగ్రెస్ పార్టీ తరపునే నేను మాట్లాడుతానని డీకే చెప్పారు.ఢిల్లీలో సీఎం , డిప్యూటీ సీఎంకు ఘోర అవమానం జరిగిందని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. రాహుల్ ఇద్దరికి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో ఇందుకు నిదర్శనమంటున్నారు. సీఎం సిద్దరామయ్య మాటలను ఎవరు నమ్మడం లేదన్నారు బీజేపీ నేత బస్వరాజ్ బొమ్మై. సీఎం సిద్దరామయ్య తీరుతో రాజకీయ రచ్చ జరుగుతోంది. ఆయన మాటలను ఎవరు నమ్మడం లేదు. సీఎం పదవిపై అగ్రిమెంట్ లేదని , తననే సీఎంగా కొనసాగిస్తారని కాంగ్రెస్ హైకమాండ్ స్పష్టత ఇవ్వాలి. కాంగ్రెస్ హైకమాండ్ ఎందుకు మౌనంగా ఉంది. కాంగ్రెస్ హైకమాండ్ స్పష్టత ఇచ్చే వరకు రాజకీయ అనిశ్చితి కొనసాగుతుంది. పాలన స్తంభించింది. అవినీతి పెరిగిపోయింది. మంచి పాలన అందించాలి.. లేదంటే సీఎం పదవికి రాజీనామా చేయాలిని బస్వరాజ్ బొమ్మై డిమాండ్ చేస్తున్నారు.మొత్తానికి సీఎం పదవిపై సిద్దరామయ్య , డీకే శివకుమార్ మధ్య గొడవ ఇప్పట్లో సమసిపోయే అవకాశాలు కన్పించడం లేదు. మరి దీనిపై హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? సిద్ద రామయ్యను కంటిన్యూ చేస్తుందా? లేక డికేకు అవకాశం ఇస్తుందా? చూడాలి మరి.

## బస్తీ బాటలో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి : నెమలి అనిల్ కుమార్







:తమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బస్తీ బాట" కార్యక్రమం లో ప్రజల దగ్గరనుండి తెలుసుకున్న సమస్యలకోసం నిరంతరం కృషి చేస్తున్నామని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలియజేశారు. శుక్రవారం ఉదయం పఠాన్ బస్తీలో మరొకసారి పర్యటించి మంచినీటి సమస్య పరిష్కారానికై అధికారులతో మాట్లాడడం జరిగింది. పఠాన్ బస్తీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులకు దృష్టికి తీసుకెళ్లినట్లు నెమలి అనిల్ కుమార్ తెలిపారు. అవసరమైతే నూతన మంచినీటి పైపు లైన్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్ ,అన్వర్ ,వెంకట్ ,ఇబ్రహీం,ఇస్రాత్ బనో, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రావణ మాస బోనాలకు సౌకర్యాలు కల్పించండి

## -జోనల్ కమిషనర్ ను కోరిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి





:ఉప్పల్ డివిజన్ జరగబోయే శ్రావణ మాస బోనాలకు కావాల్సిన ఏర్పాట్లను చేయాలని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి కోరారు. రజితపరమేశ్వర్ రెడ్డి శుక్రవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి శ్రావణ మాస బోనాలకు కల్పించాల్సిన సౌకర్యాలను గురించి వినతి పత్రం అందజేశారు.ఉప్పల్ లో శ్రావణ మాస బోనాలకు ప్రత్యేకత ఉందని ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి జడ్సీకి వివరించారు. నగరంలో ఆషాఢ మాసంలో బోనాలను నిర్వహిస్తే ఉప్పల్ శ్రావణ మాసంలో బోనాలు జరుగుతాయన్నారు. బోనాలను పురస్కరించుకొని అన్ని ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్ లైట్లు, తాగునీరు, ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయిస్తామని జడ్సీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పాల్గొన్నారు.

# బోనాలు నిర్వహించే ప్రతి ఆలయం వద్ద ఏర్పాట్లు





## ఉప్పల్ లో బోనాల చెక్కులను పంపిణీ చేసిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

:బోనాలు చేసే ప్రతి ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేయనున్నట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో బోనాలే ఇక్కడ ప్రజలకు ప్రాణాలని అభివర్ణించారు.ఉప్పల్ డివిజన్ లోని ఆలయాల నిర్వాహకులకు వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి బోనాల చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు.ఇంకా చెక్కులు రాని ఆలయాల నిర్వాహకులు వివరాలను తన దృష్టికి తేవాలని సూచించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి చెక్కులు మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా డివిజన్ లోని ఉప్పల్ పోచమ్మ దేవాలయం, బంగారు మైసమ్మ దేవాలయం న్యూ శాంతి నగర్, ఉప్పల్ ఈదమ్మ దేవాలయం, పోచమ్మ దేవాలయం పద్మావతి కాలనీ, ఉప్పలమ్మ దేవాలయం గాంధీ నగర్, నల్లపోచమ్మ దేవాలయం గాంధీ నగర్, పోచమ్మ దేవాలయం మల్ల బస్తీ భారత్ నగర్, ఎల్లమ్మ దేవాలయం ఉప్పల్ హిల్స్, ఇష్ట ఐశ్వర్య ఉప్పలమ్మ తల్లి దేవాలయం ఉప్పల్ మెయిన్ రోడ్, బోపాన్ చెరువు కట్ట మైసమ్మ దేవాలయం ఉప్పల్ బగాయత్, బంగారు మైసమ్మ తల్లి శ్రీనగర్ కాలనీ, భూలక్ష్మి దేవాలయం న్యూ భారత్ నగర్, బంగారు మైసమ్మ దేవాలయం కావేరి నగర్, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఉప్పల్ వెజిటేబుల్ మార్కెట్, తదితర ఆలయాల నిర్వాహకులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బకారం లక్ష్మణ్ , బిక్కు మల్ల అంజయ్య గుప్తా,ఈగ ఆంజనేయులు,మందుములజగన్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,గండు భాస్కర్ రెడ్డి,గుమిడెల్లి నర్సింగ్ రావు,శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,తుమ్మల దేవేందర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,మోహన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి





:పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సంస్థను స్థాపించి సామాజిక న్యాయం కోసం,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సుదీర్ఘ కాలంగా అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కృషి అభినందనీయం అభినందనీయమని పేర్కొంటూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, నేమూరి మహేష్ గౌడ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను స్వాగతిస్తూ జన సమితి సంబరాలు





హైదరాబాద్, జూలై 11 ( తెలుగు తేజం ): రాష్ట్ర ప్రభుత్వము స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అన్నారు. గాంధీనగర్ డివిజన్ జన సమితి అధ్యక్షుడు గుండెబోయిన రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో అరుంధతి నగర్ బస్తీలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసయ్య మహనీయులైన పూలే, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం 32 శాతం ఉన్న రిజర్వేషన్లను 18 శాతానికి తగ్గిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీలకు 42% చేసిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ నిర్ణయంతో తెలంగాణలో సామాజిక విప్లవం రావడానికి నాంది పనికిందని అభిప్రాయపడ్డారు. బీసీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందడానికి ద హెూదా పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జన సమితి నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ తెలంగాణ జన సమితి కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్, నగర ఉపాధ్యక్షుడు పునిరెడ్డి జైపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటయ్య, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు అజయ్ గౌడ్, అడిగిమెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్, నాయకులు సత్యనారాయణ ,రాజు, శ్రీకాంత్, బస్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు

## స్నేహపురి కాలనీ మినీ పార్కులో ఓపెన్ జిమ్ ను కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ





:నాచారం డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీ మినీ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.

వ్యాయామం చేసిన తర్వాత కూర్చోవడానికి కార్పొరేటర్ సొంత ఖర్చుతో 3 బెంచీలను ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని పార్కులను ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్పొరేటర్ శాంతి సాజన్ శేఖర్ మాట్లాడుతూ డివిజన్లోని అవసరమైన ప్రాంతాల్లో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ డాక్టర్ కె జె ఎన్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎం.భూపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎం. యాదవ రెడ్డి, కోశాధికారి వెంకటస్వామి, జైంట్ సెక్రెటరీ పాటిల్, సభ్యులు వేణుగోపాల్ , జ్ఞాన స్వరూప్ రెడ్డి , నరసింహారెడ్డి , రత్నాకర్, రమేష్, శ్రీనివాస్, వెంకట్ నారాయణ, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లోకాయుక్త కోర్టును ఆశ్రయించిన ఉప్పల్ బగాయత్ అసోసియేషన్ సభ్యులు



:ఉప్పల్ భగాయత్ హెచ్ ఎండిఏ లేఔట్ లోని పలు సమస్యలపై అదేవిధంగా రైతుల దగ్గర నుంచి భూమి సేకరించి లేఔట్ చేసే సమయంలో ప్రజల సౌకర్యార్థం పలు సౌకర్యాలను కల్పిస్తామని హెచ్ఎండిఏ వారు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం లేఔట్ చేసి పట్టాదారులకు ప్లాట్లు కేటాయించి మిగిలిన ప్లాట్లను హెచ్ఎండిఏ వేలం ద్వారా వేలకోట్లు సంపాదించుకొని సౌకర్యాలను కల్పించకుండా ఇచ్చిన హామీలను విస్మరించారు.భగాయత్ లో నివసిస్తున్న ప్రజలకు కనీస అవసరాలు తీర్చకుండా కల్పిస్తామన్న సౌకర్యాలు కల్పించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న హెచ్ఎండిఏ వారికి ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమస్యల గురించి, సౌకర్యాల గురించి ఎన్నిసార్లు మొర పెట్టుకున్న పట్టించుకోకుండా హెచ్ఎండిఏ వారు లేఅవుట్ ఫైల్ ను జిహెచ్ఎంసి వారికి అప్పగించడం జరిగిందని లేఅవుట్లో ఏ సమస్యలు ఉన్నా మీరు జిహెచ్ఎంసి వారిని సంప్రదించాలని హెచ్ఎండిఏ వారు చెప్పడం జరిగింది.అదేవిధంగా అసోసియేషన్ వారు పలుసార్లు జిహెచ్ఎంసి వారిని సంప్రదించగా వారు మాకు సంబంధం లేదు మా దగ్గర నిధులు లేవని నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ భగాయత్ వాసుల ఇబ్బందులను పట్టించుకోని పరిస్థితి. కానీ జిహెచ్ఎంసి వారేమో లేఔట్ లో కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారి దగ్గర నుంచి హౌస్ పర్మిషన్ టాక్స్ రూపంలో లక్షల రూపాయల పన్ను వసూలు చేస్తున్నారు.ఈ విధంగా ప్లాట్ల అమ్ముకొని హెచ్ఎండి వారు కోట్లు సంపాదించుకున్నారు జిహెచ్ఎంసి వారేమో 5.5 కోట్లు టాక్స్ ల రూపంలో, సుమారు 2 కోట్ల రూపాయలు హౌస్ పర్మిషన్ రూపంలో సంపాదించుకుంటున్నారు. కానీ సమస్యలు, సౌకర్యాల దగ్గరకు వచ్చేసరికి ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తుండడం ఆశ్చర్యానికి గురవుతున్న సందర్భంలో కొంతమంది న్యాయ నిపుణుల సూచనల మేరకు ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడినప్పటి నుంచి అసోసియేషన్ వారు హెచ్ఎండిఏ వారికి అదేవిధంగా జిహెచ్ఎంసి వారికి విన్నవించుకున్న పలు వినతి పత్రాలు అదేవిధంగా పలు నిరసన కార్యక్రమాలను లిఖితపూర్వక వాంగ్మూలం ద్వారా హెచ్ఎండిఏ మరియు జిహెచ్ఎంసిని జతచేస్తూ లోకాయుక్తలో గత సంవత్సరం 2024లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ ఫిర్యాదుతో కేసు నంబర్1630/24/%దీ%1 క్రింద మొదటి వాయిదాలో 29/4/2025 న జిహెచ్ఎంసి వారికి లోకాయుక్త కోర్టు వారు నోటీసులు జారీ చేయడం జరిగింది.దానికి అనుగుణంగా జిహెచ్ఎంసి వారు 429 ఎకరాల లేఅవుట్ కు నామమాత్రపు పారిశుద్ధ్య కార్మికులను నియమించి రోడ్లను శుభ్రపరచడం గమనార్హం.అదేవిధంగా శుక్రవారం రెండో వాయిదాకు అసోసియేషన్ వారిని స్వయంగా లోకాయుక్త కోర్టులో హాజరై వారి సమస్యలను వివరించాలని ఆదేశించిన సందర్భంలో అసోసియేషన్ వారు లోకాయుక్త కోర్టులో హెచ్ఎండిఏ కల్పిస్తామన్న సౌకర్యాలను అదేవిధంగా భగాయత్ వాసులు ఎదుర్కొంటున్నటువంటి అనేక తీవ్ర సమస్యలను వివర్ణాత్మకంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి, సభ్యులు వక్కంటి శ్రీనివాసరావు , సంగమేశ్వర్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , గిరి రామకృష్ణ , సుభాన్ రెడ్డి , బంగ్లా శ్రీనివాస్ రెడ్డి , శ్రీహరి , నరేంద్ర చౌదరి ,చిరంజీవి, కొత్త అంజి రెడ్డి , వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం





): కొంపల్లి ఎస్ ఎం ఆర్ గార్డెన్స్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్.ఎల్. సి బస్వరాజు సారయ్య, బడంగ్ పేట్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, కో - ఆర్డినేటర్స్ మిథున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, నియోజకవర్గ ఇంచార్జులు వజ్రేష్ యాదవ్, బండి రమేష్ ,కోలన్ హనుమంత్ రెడ్డి ,మాజీ టీపీసీసి ప్రధానకార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామంతపూర్ డివిజన్లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభం





రానున్న బోనాల పండుగ, వినాయక చవితి పండుగల దృష్టిలో ఉంచుకొని రామంతపూర్ డివిజన్లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా ప్రధాన రహదారులు, దేవాలయాల వద్ద సిసి రోడ్ మరియు బిటి రోడ్లపై ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభమయ్యాయి. అలాగే, లింక్ రోడ్ల జాయింటింగ్ ఉన్న ప్రదేశాలలో కూడా పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు.

ఈ కార్యక్రమం పండుగ సందర్భాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు తీసుకుంటున్న ముందస్తు చర్యలలో భాగంగా ఆయా పనులను చేపడుతున్నారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు మాట్లాడుతూ పండుగల సందర్భంగా డివిజన్ ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముందుగానే అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ. అశోక్ రెడ్డి , ఈ. ఈ. హరిలాల్,డిఇ. నాగమణి ,ఎఇ. సాయి కిరణ్ ,వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ ,బీజేపీ నాయకులు వేముల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి రోడ్ సేఫ్టీ డ్రైవ్ ని చిల్కానగర్ డివిజన్ లో ప్రారంభించిన ఎస్ ఈ అశోక్ రెడ్డి






):జిహెచ్ఎంసి రోడ్ సేఫ్టీ డ్రైవ్ ని చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో శుక్రవారం జిహెచ్ఎంసి ఎస్ ఈ. అశోక్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎస్సీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ నేటి నుండి ప్రతి డివిజన్లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ ని ప్రారంభించామని అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లో కూడా ప్రారంభించడం జరిగిందని, రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో డివిజన్లోని పాత హెూల్స్ ని (రోడ్ల పైన గుంటలుగా మారిన) రోడ్లని

స్పెషల్ టీం ను ఏర్పాటు చేస్తూ డివిజన్లోని అన్ని రోడ్లను సిమెంట్ కాంక్రీట్ తో ప్యాచ్ వర్కు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పలు కాలనీల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, వికాస్, రోషి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మనోజ్, మాణిక్ ప్రభు, సతీష్, కోకొండ జగన్, రామాంజనేయులు, మధుసూదన్ రాజ్, జిల్లాల ప్రవీణ్, శ్యామ్, బంటి గౌడ్, ఉప్పల్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈ ఈ. హరిలాల్, డి ఈ. వెన్నెల్ గౌడ్, ఏ ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్





రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ అధికారులకు సూచించారు. డివిజన్లోని మధురానగర్ లో జరుగుతున్న సిసి రోడ్డు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులతో కలిసి కామాక్షి పురం ప్రధాన రహదారిలో సిసి రోడ్డు పైన ఏర్పడ్డ గుంతలను పూడ్చి వెయించారు. రాబోయే బోనాలు, వినాయక చవితి పండుగలను దృష్టిలో పెట్టుకొని రోడ్లను బాగు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్.ఈ. అశోక్ రెడ్డి,ఈ.ఈ. హరిలాల్, ఏ.ఈ. సాయికిరణ్, డి ఈ. నాగమణి, బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, రవి, లింగం, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.